



# నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక

శుక్రవారం 14-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 127 రూ॥ 6.00

# వసూళ్లు చేయాల్సిందే.. బకాయిలు రాబట్టాల్సిందే!!




- సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం హర్షనీయమే!
- కోట్లకు కోట్లు మింగిన వాళ్ళనుంచి కక్కించాల్సిందే!
- పిచ్చుకల మీద ప్రతాపం.. గద్దల మీద కనికరం!

## అధికారుల తీరు సందేహాస్పదం.

## గద్దలను వదిలేస్తున్నారు.. చిన్న మిల్లర్ల మీద పడుతున్నారు.

- కోట్లు బకాయిలున్నవారిని చూసి చూడనట్లు వదిలేస్తున్నారు.
- లెక్కలు బాగానే చెబుతున్నారు..వసూళ్ల దగ్గరే మీనమేషాలు లెక్కిస్తున్నారు.
- బడా మిల్లర్లను పరోక్షంగా కాపాడే ప్రయత్నం చేస్తున్నారు.
- లక్షల్లో బకాయిలు ఉన్నవారినే లక్ష్యంగా చేసుకుంటున్నారు.
- వసూళ్లు చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు.
- వందల కోట్లు బకాయిలున్నవారి జోలికి వెళ్లడం లేదు.
- చిన్న మిల్లులను సీజ్ చేస్తే వచ్చేదేమీ వుండదు.
- చిన్న మిల్లర్లను జైలు పాలుచేస్తే ఒరిగేదేమి వుండదు.
- పెద్ద మిలర్ల మీద "పీడీ యాక్ట్" పెట్టగలరా?
- వాళ్ల మిల్లులు సీజ్ చేయగలరా?
- ఇంత కాలమైనా మచ్చు కు ఒక్క పెద్ద మిల్లర్ మీదనైనా కేసు నమోదు చేశారా!
- యూనియన్ ముసుగులో వున్న వారి జోలికి పొగలరా!
- చిన్న మిల్లర్లలో బకాయిలు వున్న అంత మేర బిజి లు వున్న వాళ్లు వున్నారు.

- వాళ్ల మీద కేసులు నమోదు చేసి చేతులు దులుపు కుందామనుకుంటున్నారు!
- జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల జోలికి పోలేదు!
- వేల కోట్ల బకాయిలు ఉండగా వందల కోట్లు మాత్రమే వసూలు చేశారు.
- అందులో ను చిన్న చిన్న మిల్లర్లనే టార్గెట్ చేశారు.
- పెద్ద మిలర్ల జోలికి పోని అధికారుల పై చర్యలు తీసుకుంటే వసూళ్లు ఊపందుకుంటాయి.
- హైడ్రా ఎలాగైతే అవినీతి అధికారులను గుర్తించిందో అలాగే సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలి.
- లేకుంటే బకాయి వసూళ్లు ఇంకో పుష్కర కాలమైనా పూర్తికావు.
- బడా మిలర్ల మిల్లులు సీజ్ చేయండి.
- ఆ మిల్లులు మహిళా సంఘాలకు అప్పగించండి.
- చిన్న మిల్లర్ల నుంచి కాదు, ముందు బడా మిల్లర్ల వసూలు మొదలు పెట్టండి
- పెద్ద మిలర్ల మీద కనికరం చూపి, చిన్న మిల్లర్ల ను చిదిమేయకండి.
- చిన్న మిల్లర్ల మీద పక్షపాతం చూపి పెద్ద మిల్లర్లను కాపాడకండి
- సవ్యంగా బకాయి వసూలు పూర్తి చేయండి

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**హైదరాబాద్, నేటిధాత్రి:**

రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై శాఖలో కొందరు అధికారుల నిర్లక్ష్యం, అలక్ష్యం, అలసత్వం, అవినీతి మూలంగా కొండాలా పేరుకుపోయిన మిల్లర్ల బకాయిలు రూపాయి లేకుండా వసూలు చేయాలని ఇంత కాలానికైనా ప్రకటించడం ఆహ్వానించదగ్గ పరిణామం. సిఎం.రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం హర్షనీయం. ఖచ్చితంగా బకాయిలున్న మిల్లర్ల నుంచి ముక్కు పిండి వసూలు చేయాలని, చెల్లించలేని వాళ్ల మిల్లులు సీజ్ చేయాలని సిఎం ఆదేశాలు జారీ చేశారు. వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. మిల్లర్ల నుంచి స్వాదీనం చేసుకున్న మిల్లులను మహిళాసంఘాలకు నిర్వహణ భాధ్యతలు అప్పగిస్తామని కూడా సిఎం. రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది దశాబ్ద కాలంగా పేరుకుపోయిన మిల్లర్ల బకాయిల వసూలుకు ఇంత కన్నా మార్గం లేదు. కాకపోతే వేల కోట్ల బకాయిల్లో ఎక్కువ శాతం వున్నది చిన్న చన్ని మిల్లరు అనుకుంటాం. కాని చిన్న చిన్న మిల్లర్లు వున్న బకాయిలు లక్షల్లో మాత్రమే వుంటాయి. అంతా మొత్తం కలిపినా వందల కోట్లు కావు. కాని పెద్ద పెద్ద మిల్లర్లు మాత్రమే వందలకోట్లు బకాయిలున్నారు. ఆ మొత్తం కూడితే వేల కోట్లు వున్నాయి. అలాంటి వాళ్ల నుంచి ప్రబుత్వం బకాయిలు కక్కించాల్సిందే. వాళ్ల మిల్లులుస్వాదీనం చేసుకోవాల్సిందే. వాళ్ల మీద కేసులు నమోదు చేయాల్సిందే. కాని పెద్ద పెద్ద మిల్లర్లను వదిలేసి సివిల్ సప్లై అధికారులు చిన్న చిన్న మిల్లర్ల మీద పడుతున్నారు. చిన్న మిల్లర్ల మిల్లుల మీద దాడులు చేస్తున్నారు. వాళ్లనే టార్గెట్ చేసి, వసూలు చేస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఇది సరైంది కాదు. ఇదంతా చూస్తుంటే పిచ్చుల మీద బ్రహ్మాస్త్రంలా వుంది. నిజం చెప్పాలంటే

ఈ బకాయిలన్నీ రాత్రికి రాత్రి వసూలయ్యేవికాదు. అందుకు చాలా సమయం కూడా పట్టొచ్చు. అందువల్ల అధికారులు చాల తెలివిగా చిన్న మిల్లర్లను టార్గెట్ చేస్తున్నారు. పెద్ద మిల్లర్ల నుంచి వసూలు చేసే సమయం చాల ఆసల్యం చేయొచ్చు. అందుకు ఏడాది, అంతకన్నా ఎక్కువ సమయం తీసుకోవచ్చు. మరో వైపు మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేస్తున్నట్లు కలరింగ్‌లివ్వొచ్చు. ఎందుకంటే ప్రభుత్వ పెద్దలకు పది రకాలపనులు. సిఎం. రేవంత్‌రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఈ ఒక్క శాఖనే లేవు. మొత్తం అన్ని శాఖల మీద సిఎం. రేవంత్ రెడ్డి దృష్టిపెట్టాలి.

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇతర శాఖలు కూడాచూసుకోవాలి. అవి కూడా చాలా కీలకమైన శాఖలే కావడం వల్ల ఇది అధికారులు ఇష్టాను సారం సమయం ఖర్చు చేయడం జరగొచ్చు. అదికారులు మొదట చిన్న మిల్లర్లను టార్గెట్‌చేయడంలోనే డొల్ల తనం బైట పడుతోంది. అదికారుల తీరు సందేహాస్పదంగా మారుతోంది. గద్దల వంటి పెద్ద పెద్ద మిల్లర్లను వదిలేస్తూ చిన్న మిల్లర్ల మీద పడుతున్నారు. వసూలు చేస్తున్నామని ప్రభుత్వానికి లెక్కలు చెబుతున్నారు. కోట్లకు కోట్లు బకాయిలు వున్న వారిని చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. ఎందుకంటే వాళ్లంతా రాజకీయ పార్టీలతో సంబంధాలు కలిగిన వాళ్లు. నాయకులను పోషించేవాళ్లు. పార్టీలకు సాయం చేసేవాళ్లు. అదికారులతో సత్సంబంధాలు నెరిపే వాళ్లు. అదికారులకు పెద్ద మొత్తంలో లంచాలు చెల్లించేవాళ్లు. పైగా అదికారులు అడిగినంత ఇవ్వడంలో కూడా చిన్న మిల్లర్ల నుంచి వసూలు చేసి అదికారులకు అందజేసే మధ్యర్తులు. చిన్న మిల్లర్లకు, అదికారులకు మధ్య వారదులు. ఒక రకంగా మిల్లర్ల యూనియన్లకు నాయకులు. జిల్లా స్ధాయి నుంచి రాష్ట్ర స్ధాయి వరకు యూనియన్ నాయకులుగా చెలామణి అవుతున్న వాళ్లు. కొంత మంది రాజకీయాలకు దగ్గరగా వున్నవాళ్లు. రాజకీయ పార్టీల నాయకులతో బంధుత్వాలున్న వాళ్లు. అందువల్ల వాళ్ల జోలికి వెళ్లడానికి అదికారులు సాహసించరు. అందువల్ల పెద్ద మిల్లర్ల నుంచి బకాయిలు వసూలౌతాయన్న నమ్మకం ఎవరికీ లేదు. అంతే కాకుండా పెద్ద పెద్ద మిల్లర్ల నుంచి పెద్ద మొత్తంలో అదికారులు లంచాలు తిన్నవాళ్లు. అదికారుల లొసుగులన్నీ తెలిసిన వాళ్లు. అందుకే పెద్ద మిల్లర్ల వైపు చూడాలంటే అదికారులు జంకుతుంటారు. అందుకే పెద్ద మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేయడానికి మీన మేషాలు లెక్కిస్తున్నారు. మొదట పెద్ద తలకాయలను కొట్టాల్సిన అదికారులు చిన్న మిల్లర్ల మీద పడి హడావుడి చేస్తున్నారు. పత్రికల్లో ప్రచారం చేయించుకుంటున్నారు. పెద్ద మిల్లర్ల మీద దాడిచేయకపోవడం ఓ వైపు భయం అయితే మరో వైపు వాళ్లను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. లంచాలు తీసుకున్న నాడు ఎలాంటి సందర్భమైనా సరే కాపాడేందుకు వేమున్నామని బడామిల్లర్లకు హామీలు ఇచ్చారు. ఇప్పుడు పై నుంచి వత్తిడి వచ్చిందని హడావుడి చేయడానికి కూడా సిద్దంగా లేరు. ప్రభుత్వ ఆదేశాలు పాటించేందుకు కూడా ఇప్పుడే ముందుకు వస్తారన్న నమ్మకం ఎవరికీ లేదు. లక్షల్లో బకాయిలు వున్న మిల్లర్ల మాత్రమే టచ్‌చేస్తున్నారు. అయితే ఇరవై, ముప్పై లక్షలు బాకాయిలువున్న మిల్లర్లు బిజీలు చెల్లించిన వాళ్లే ఎక్కువ వుంటారు. ప్రభుత్వానికి పెట్టాల్సిన వడ్లు కూడా వారివద్ద వుంటాయి. పైగా ఆ మిల్లర్లకు చెల్లించాల్సిన మిల్లింగ్ చార్జీలు కూడా ప్రభుత్వమే బాకీ వుంటుంది. అలాంటి మిల్లర్లను టార్గెట్‌చేసి అరెస్టులు చేస్తున్నారు. వాళ్ల బిజీలు, మిల్లుల్లో వున్న స్టాక్, మిల్లింగ్ ఇతర చార్జీలు కలుపుకుంటే చిన్న మిల్లర్లకే ప్రభుత్వం బాకీ వుంటుంది. ఈ విషయాన్ని అదికారులు మరుగున పడేస్తున్నారు. బాకాయిలు వసూలుచేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇప్పటి వరకు మచ్చుకైనా ఒక్క పెద్ద మిల్లర్ నైనా అరెస్టు చేశారా? కనీసం వాళ్ల మిల్లులను తనికీలుచేశారా? ఆ మిల్లులను సందర్శించారా? లేదు. ఇంత వరకు బడా మిల్లర్ల జోలికే అదికారులు వెళ్లలేదు. చిన్న మిల్లర్‌ను అరెస్టు చేసినా, మిల్లు సీజ్ చేసినా ఒరిగేదేమీ వుండుదు. చిన్న మిల్లులు ఎప్పుడూ ఏదో రిపేర్‌లోనే వుంటాయి. వాటిని స్వాదీనం చేసుకొని మహిళా సంఘాలకు ఇచ్చినా నిర్వహణ బాధ్యత అంత ఆషామాషీ కాదు. వాటి మరమ్మత్తులకు మళ్లీ కోట్లు ఖర్చు అవసరం. అదే పెద్ద మిల్లర్లను టార్గెట్ చేసి వసూలు చేసినా కోట్లరూపాయలు ప్రభుత్వ ఖజానాకు చేరుతాయి. ఒక వేళ మిల్లులు సీజ్ చేసి, స్వాదీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించినా ఎంతో మందికి ఉపాది, వ్యాపార అవకాశాలు అందుతాయి. కాని ఆదిశగా అదికారులు అడుగులు వేయలేరు. అసలు ఆ ఆలోచన ఇప్పట్లో అధికారులు చేసే పరిస్తితిలోనే లేరు. హైదరాబాద్‌లో హైడ్రాను ఏర్పాటు చేసి, అక్రమనిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చిన కొంత మంది అదికారుల మీద చర్యలు తీసుకున్నట్లు, సవిల్ సప్లైలో కూడా చర్యలు చేపడితేనే అదికారులు ప్రభుత్వం మాట వింటారు. వారి మీద చర్యలు తీసుకోకుండా మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేయమంటే మరో పుష్కర కాలమైనా బడా మిల్లర్లనుంచి బకాయిలు వసూలు చేయరు. కావు.



# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 14-08-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 127 రూ॥ 6.00










చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# కమలదళంలో కదనోత్సవం

ఎక్స్‌క్లూజివ్ నేటిధాత్రి exclusive



# ఫలించిన హైకమాండ్ వ్యూహం

- సకాలంలో అధిష్ఠానం జోక్యంతో కలిసిపోయిన సీనియర్లు
- క్యాడర్‌లో రెట్టించిన ఉత్సాహం
- విద్యావంతులు, యువత బీజేపీ వైపు
- పార్టీని విజయతీరాలకు చేర్చనున్న ఐక్యతారాగం
- పట్టభద్రుల్లో కాంగ్రెస్‌పై అసంతృప్తి
- బండి సంజయ్ మాస్ క్రేజ్‌తో కొత్త వూపు
- ఈటల రాజేందర్ గ్రౌండ్ లెవెల్ మేనేజ్మెంట్ పార్టీకి కొత్త బలం
- సీనియర్ల అనుభవం పార్టీకి పెద్ద అండ

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణలో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో, బీజేపీ హైకమాండ్ తీస ుకున్న సయోధ్య చర్యలు కమల దళంలో కొత్త జోష్ నింపాయి. నాయకుల మధ్య విభేదాలను పక్కనపెట్టి అందరినీ ఒక్కతాటిపైకి తెచ్చిన అధిష్టానం వ్యూహం, రాష్ట్రంలో పార్టీ విజయాల జోరును మరింత పెంచడానికి మార్గం సుగమం చేస్తోంది.రాష్ట్ర నాయకత్వం మధ్య ఉన్న చిన్నచిన్న అభిప్రాయ భేదాలను జాతీయ నాయకత్వం సకాలంలో స్పందించి పరిష్కరించింది.సీనియర్ నేత లంతా కలిసికట్టుగా ముందుకు సాగుతుండటం తో కేడర్‌లో ఉత్సాహం రెట్టింపు అయింది.అందరూ ఐక్యంగా ఉంటే తెలంగాణలో తిరుగులేదనే స్పష్టమైన సంకేతాన్ని హైకమాండ్ గ్రౌండ్ లెవెల్‌లోకి పంపింది.గత శాసనమండలి ఎన్నికల్లో సాధించిన ఘనవిజయాలు బీజేపీకి పట్టభద్రుల మధ్య ఉన్న పట్టును చాటాయి.అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవ్వడం, నిరుద్యోగుల సమస్యలు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను నిలదీసేందుకు ఎమ్మెల్సీ ఎన్నికలు అచ్చమైన వేదికగా మారాయి. విద్యావంతులు, యువత ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు చూస్తున్నారనడానికి రాబోయే ఎన్నికల ఫలితాలే నిదర్శనంగా నిలవనున్నాయి.నేతల ఐక్యతతో కూడిన బీజేపీ పోరాటం చూసి ప్రజలు ప్రత్యామ్నాయ శక్తిగా కమలం వైపు చూస్తున్నారు.స్థానిక సంస్థలు మరియు ఎమ్మెల్సీ పోరులో సత్తా చాటేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమయ్యాయి. హైకమాండ్ తెచ్చిన క్రమశిక్షణ, ఐక్యత మంత్రం తెలంగాణ బీజేపీని విజయ తీరాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాషాయ జెండా మరోసారి సత్తా చాటడం ఖాయం.



బీజేపీ హైకమాండ్ రూపొందించిన ఐక్యత వ్యూహం క్షేత్రస్థాయిలో అమలైతే, అది రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయానికి అత్యంత బలమైన పునాదిగా మారుతుంది. నాయకులు కలిసికట్టుగా పనిచేస్తే ఈ ప్లాన్ ఏ మేరకు సక్సెస్ అవుతుందో క్రింది అంశాల ద్వారా విశ్లేషించవచ్చు.గ్రూపు రాజకీయాల వల్ల గతంలో ఓటర్లలో కొంత గందరగోళం ఉండేది. ఇప్పుడు హైకమాండ్ అందరినీ ఒకే తాటిపైకి తేవడంతో, విద్యావంతులైన పట్టభద్రులు బీజేపీని కాంగ్రెస్‌కు బలమైన, సుస్థిరమైన ప్రత్యామ్నాయంగా చూసే అవకాశం ఉంది. అగ్ర నేతలైన బండి సంజయ్, ఈటల రాజేందర్, జి. కిషన్ రెడ్డి వంటి వారు కలిసి ప్రచారం చేస్తే, అది క్షేత్రస్థాయి కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపి, ఓటర్లను పోలింగ్ బూత్‌ల వైపు నడిపించగలదు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 'ప్రాధాన్యత ఓటు' అత్యంత కీలకం. నేతలందరి మధ్య సమన్వయం ఉంటే, పార్టీ శ్రేణులు మొదటి ప్రాధాన్యత ఓటును ఖచ్చితంగా బీజేపీ అభ్యర్థికే పడేలా వ్యూహాత్మకంగా ఓటర్లకు వివరించగలరు. నిరుద్యోగం, ఉద్యోగ నోటిఫికేషన్ల ఆలస్యం, మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై నేతలందరూ ఒకే స్వరంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తే ఆ ప్రభావం తీవ్రంగా ఉం టుంది. ఏబీవీపీ , బీజేపీ యువమోర్చా వంటి అనుబంధ సంఘాలు పట్టభద్రుల ఓటర్ల నమోదులో కీలక పాత్ర పోషిస్తాయి. హైకమాండ్ ప్లాన్ వల్ల గ్రూపు తగాదాలు తగ్గితే, ఈ విభాగాలు మరింత సమర్థవంతంగా పనిచేసి మెజారిటీ ఓట్లను సాధించగలవు. గత 2025 ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఉత్తర తెలంగాణలో రెండు స్థానాలను గెలుచుకుంది. ఇప్పుడు అదే ప్లాన్‌ను హైదరా బాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ మరియు వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానాల్లో అమలు చేస్తే, కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ వ్యతిరేక ఓటును పూర్తిగా తమ వైపు తిప్పుకోవచ్చు. బీజేపీ అధిష్టానం తెచ్చిన ఈ ఐక్యత ప్లాన్ కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, రాబోయే ఓ టర్ల నమోదు(సెప్టెంబర్-డిసెంబర్) మరియు ప్రచారంలో వంద శాతం అమలయితే, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడం ఖాయం. నేతల సమిష్టి కఅషే ఈ ప్లాన్ సక్సెస్‌ను నిర్ణయిస్తుంది.

రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు తెలంగాణ బీజేపీ ఐ క్య నాయకత్వం ఖచ్చితంగా అత్యంత గట్టి పోటీని ఇవ్వగలదు. నిరుద్యోగ భఅతి, కొత్త ఉద్యోగాల భర్తీ, మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై పట్టభద్రులలో కొంత అసంతఅప్తి ఉంది. గతంలో టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలపై బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యావంతులు బీజేపీని ఆదరించారు. ఇప్పుడు కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడానికి ఐక్య బీజేపీ సరైన వేదికగా మారుతుంది. బీజేపీ నాయకులంతా ఒకే తాటిపైకి వచ్చి పో రాడితే, ప్రభుత్వ వ్యతిరేక ఓటు బిఆర్ఎస్ మరియు బీజేపీ మధ్య చీలిపోకుండా ఒకే వైపు మళ్లే అవకాశం ఉంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి, రెండవ ప్రాధాన్యత ఓట్లు కీలకం.బీజేపీ ఐక్యంగా ఉంటే, తటస్థ ఓటర్ల ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను కూడా తమ వైపు తిప్పుకోవ చ్చు. బీజేపీకి క్షేత్రస్థాయిలో ఉన్న ఏబీవీపీ , యువమోర్చా వంటి విద్యార్థి, యువజన విభాగాలుపట్టభద్రుల ఓట్ల నమోదులో మరియు ప్రచారంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ కంటే చాలా యాక్టివ్‌గా పనిచేస్తాయి. బండి సంజయ్ మాస్ క్రేజ్, ఈటల రాజేందర్ గ్రౌండ్ లెవెల్ మేనేజ్మెంట్, మరి యు జి. కిషన్ రెడ్డి సీనియారిటీ కలిసికట్టుగా మారితే, అది కాంగ్రెస్ అధికార బలాన్ని, బిఆర్ఎస్ వ్యూహాలను సమర్థవంతంగా ఢీకొట్టగలదు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వ యంత్రాంగం, బిఆర్ఎస్ పార్టీకి పాత క్యాడర్ బలం ఉన్నప్పటికీ... బీజేపీ గనుక అంతర్గత విభేదాలు లేకుండా ఐక్యంగా పోరాడితే, పట్టభద్రుల ఎన్నికల్లో ఇరు పార్టీలను వెనక్కి నెట్టి కాషాయ జెండా ఎగురవేయడం ఖాయం.

తెలంగాణలో 2027 మార్చి నాటితో రెండు ప్రధాన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గడువు ముగియనుండటంతో, రాజకీయ సమీకరణాలు మరియు ఓటర్ల సరళి అత్యంత ఆసక్తికరంగా మా రాయి. రాబోయే ఎన్నికల్లో హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ మరియు వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గాల పరిధిలోని ఓటర్ల సరళి, క్షేత్రస్థాయి వ్యూహాలు ఈ విధంగా ఉన్నాయి. హైదరాబాద్ , రంగారెడ్డి , మహబూబ్‌నగర్ నియోజకవర్గం సంప్రదాయకంగా విద్యావంతులు, ఐటీ ఉద్యోగులు మరియు ప్రభుత్వ ఉద్యోగులతో కూడిన పట్టణ ఓటర్ల ప్రాధాన్యతకలిగిన నియోజక వర్గం. ఈ పరిధిలో గల ఐటీ రంగ నిపుణులు, ప్రైవేట్ ఉద్యోగులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు, డిజిటల్ పురోగతి వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెరిగిన నిరుద్యోగం, స్థానిక ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాల మందగమనంపై విద్యావంతులు అధికార కాంగ్రెస్ వైఖరిని గమనిస్తున్నారు. ఈ స్థానంలో గెలుపుకు గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మహబూబ్‌నగర్ గ్రామీణ ప్రాంతాల పట్టభద్రుల ఓట్ల నమోదు అత్యంత కీలకం.



వరంగల్, ఖమ్మం , నల్గొండ నియోజకవర్గం రాజకీయంగా చైతన్యవంతమైన విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు మరియు ఉపాధ్యాయ ఓటర్లకు నిలయం. ఇక్కడ 34 అసెంబ్లీ స్థానాలపరిధి మరియు 4 లక్షలకు పైగా ఓటర్ల ప్రభావం ఉంది.గత నోటిఫికేషన్ల ఆలస్యం, ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై ఇక్కడి విద్యావంతులలో తీవ్ర అసంతఅప్తి ఉంది. పేపర్ లీకేజీల వంటి అంశాల పై పోరాడిన చరిత్ర కలిగిన అభ్యర్థులకే యువత ప్రాధాన్యత ఇస్తుంది. గత ఉపఎన్నికలో కాం గ్రెస్ మద్దతుదారు విజయం సాధించినప్పటికీ, బీజేపీ ద్వితీయ శ్రేణి ఓట్లను భారీగా సాధించి గట్టి పోటీ ఇచ్చింది. ఈసారి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూసుకోవడం ప్రధాన వ్యూహం. కేంద్ర ఎన్నికల సంఘం రాబోయే కొన్ని నెలల్లోనే కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది. ఏ పార్టీ అయితే



క్షేత్రస్థాయిలో డిగ్రీ పూర్తయిన పట్టభద్రులను పెద్ద ఎత్తున ఓటర్లుగా నమోదు చేయించగలుగుతుందో, ఆ పార్టీకే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ఖచ్చితంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను తీవ్రంగా ప్రభావితం చేయగలరు. తెలంగాణ బీజేపీలో అత్యంత ప్రజాదరణ, మాస్ ఫాలోయింగ్ ఉన్న నాయకుడిగా ఆయన పాత్ర ఈ ఎన్నికల్లో కమల దళానికి అతిపెద్ద బలం కానుంది.గతంలో టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలు, నిరుద్యోగ సమస్యలపై బండి సంజయ్ చేసిన పోరాటాలు, జైలుకు వెళ్లిన తీరు యువత గుండెల్లో బలంగా నాటుకున్నాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన ఓటర్లు యువత, నిరుద్యోగులే కాబట్టి, బండి సంజయ్ ప్రచార బరిలోకి దిగితే ఆ ఓట్లు భారీగా బీజేపీ వైపు మళ్లే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యాలను, నిరుద్యోగ భఅతి, జాబ్ క్యాలెండర్ ఆలస్యం వంటి అంశాలను తనదైన శైలిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన దిట్ట. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా కాంగ్రెస్, బిఆర్ఎస్ వైఖరిని ఎండగడుతూ, కాంగ్రెస్ వైఫల్యాలపై ఈ ఎన్నికలను ఒక రెఫరెండంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు.బండి సంజయ్ సభలకు, ర్యాలీలకు కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివస్తారు. ఎన్నికల బూత్ స్థాయిలో ఉండే ఏబీవీపీ, యువమోర్చా శ్రేణులను ఎన్నికల వేళ యాక్టివేట్ చేయడంలో ఆయన వ్యూహాలు అద్భుతంగా పనిచేస్తాయి.ఇటీవల బీజేపీ హైకమాండ్ జోక్యంతో బండి సంజయ్ మరియు ఈటల రాజేందర్ మధ్య ఉన్న విభేదాలుసమసిపోయాయి. వీరిద్దరూ కలిసికట్టుగా రోడ్ షోలు, ప్రచారాలు నిర్వహిస్తుండటం వల్ల పార్టీకి డబుల్ ఇంజన్ బలం వచ్చింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, వరంగల్-ఖమ్మం-నల్గండ పరిధిలో వీరి కలయిక ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతోంది. గతంలో జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ చారిత్రాత్మక విజయాలు సాధించడంలో బండి సంజయ్ వ్యూ హాత్మక ప్రచారం కీలక పాత్ర పోషించింది. ఆ అనుభవంతో రాబోయే ఎన్నికల మ్యాచ్‌లో కూడ బీజేపీని విజయతీరాలకు చేర్చగలననే నమ్మకం ఆయనపై ఉంది. బండి సంజయ్ కేవలం ఒక ఎంపీ లేదా కేంద్ర మంత్రి మాత్రమే కాదు, తెలంగాణ బీజేపీకి ఆయన ఒక క్రౌడ్ పుల్లర్. ఆయన దూకుడు, హైకమాండ్ ఐక్యతా మంత్రం తోడైతే... రాబోయే ఎమ్మెల్సీ పోరులో బీజేపీ ప్రత్య ర్థులను చిత్తు చేయడం ఖాయంగా కనిపిస్తోంది.







నిష్పాక్షిక వార్తల నిలయం

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 14-08-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 127 రూ॥ 6.00






# Renewed Zeal in the BJP Camp






## High Command's Strategy Bears Fruit

- **Timely Intervention by Leadership Unites Senior Leaders**
- Doubled Enthusiasm Among the Cadre
- Educated Class and Youth Lean Towards BJP
- A United Front Poised to Lead the Party to Victory
- Dissatisfaction with Congress Among Graduates
- New Momentum Driven by Bandi Sanjay's Mass Appeal
- Etela Rajender's Ground-Level Management Adds New Strength
- Senior Leaders' Experience Bolsters the Party









చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


Hyderabad , NetiDhathri : In the run-up to the upcoming Graduate MLC elections in Telangana, reconciliation efforts by the BJP High Command have infused fresh energy into the party ranks. The leadership's strategy—resolving internal differences and bringing everyone onto a unified platform—is paving the way to accelerate the party's winning momentum in the state. The national leadership intervened promptly to resolve minor differences within the state leadership. With senior leaders moving forward in unison, enthusiasm among the cadre has doubled. The High Command has sent a clear message to the grassroots level that the party is unstoppable when united. The resounding victories in previous Legislative Council elections demonstrated the BJP's strong foothold among graduates. The MLC elections have emerged as an ideal platform to question the ruling Congress party on its failure to fulfill promises, as well as on issues concerning the unemployed and pending fee reimbursement dues. The results of the upcoming elections will serve as proof that the educated class and the youth are looking towards the BJP as an alternative. Witnessing the BJP's united struggle, the public is viewing the 'Lotus' party as a viable alternative force. Party cadres are geared up to demonstrate their strength in the local body and MLC contests. The mantra of discipline and unity instilled by the high command is playing a pivotal role in steering the Telangana BJP toward victory. It is certain that the saffron flag will once again prove its mettle in the upcoming MLC elections.

If the unity strategy devised by the BJP high command is implemented effectively at the grassroots level, it will form a robust foundation for the party's success in the upcoming MLC elections. The potential success of this plan, contingent upon leaders working in unison, can be analyzed through the following factors. In the past, factional politics caused some confusion among voters; however, with the high command now bringing everyone onto a unified platform, educated graduates are likely to view the BJP as a strong and stable alternative to the Congress. Joint campaigning by top leaders like Bandi Sanjay, Etela Rajender, and G. Kishan Reddy can infuse fresh enthusiasm into grassroots workers and drive voters to the polling booths. The 'preferential vote' is crucial in the Graduate MLC elections; with proper coordination among leaders, party cadres can strategically explain the process to voters, ensuring that first-preference votes are cast decisively for the BJP candidate. If all leaders speak in unison to hold the Congress government accountable regarding unemployment, delays in job notifications, and fee reimbursement arrears, the impact will be significant. Affiliate organizations like the ABVP and BJP Yuva Morcha play a pivotal role in the registration of graduate voters. If the High Command's strategy succeeds in curbing internal factionalism, these wings can function more effectively and secure a majority of votes. In the previous MLC elections, the BJP won two seats in North Telangana. If the same strategy is now implemented for the Hyderabad-Rangareddy-Mahabubnagar and Warangal-Khammam-Nalgonda constituencies, the party could successfully consolidate the anti-Congress and anti-BRS vote. If this unity plan initiated by the BJP leadership is implemented fully—moving beyond mere paperwork to actual execution during the upcoming voter registration (September–December) and campaign phases—a resounding victory for the BJP in the MLC elections is certain. The collective effort of the leaders will determine the success of this plan.

A united Telangana BJP leadership can certainly mount a formidable challenge against the Congress and BRS parties in the upcoming Graduate MLC elections. There is some dissatisfaction among graduates regarding the Congress government's handling of unemployment allowances, the recruitment of new jobs, and fee reimbursement arrears. Previously, the educated class supported the BJP in its opposition to the BRS government over the TSPSC paper leak issues. Now, a united BJP serves as the ideal platform to expose the failures of the Congress party. If all BJP leaders stand united and fight together, the anti-incumbency vote could consolidate in their favor rather than splitting between the BRS and the BJP. First and second-preference votes are crucial in Graduate MLC elections; a united BJP could successfully attract the second-preference votes of neutral voters. BJP's grassroots wings—such as the ABVP and Yuva Morcha—operate far more actively than their Congress and BRS counterparts in voter registration and campaigning. The combination of Bandi Sanjay's mass appeal, Etela Rajender's ground-level management skills, and G. Kishan Reddy's seniority can effectively counter the ruling Congress party's strength and the BRS party's strategies. Despite the ruling Congress party having the backing of the government machinery and the BRS party possessing the strength of its established cadre, if the BJP fights unitedly—free from internal discord—it is certain to surpass both parties and hoist the saffron flag in the Graduate MLC elections. With the terms of two key Graduate MLC seats in Telangana set to expire in March 2027, political equations and voter trends have become a subject of keen interest. The voter patterns and ground-level strategies for the upcoming elections in the Hyderabad-Rangareddy-Mahabubnagar and Warangal-Khammam-Nalgonda constituencies are as follows: The Hyderabad-Rangareddy-Mahabubnagar constituency is traditionally dominated by an urban electorate comprising the educated class, IT professionals, and government employees. IT professionals and private-sector employees within this region are likely to lean towards the BJP-led central government's economic policies and its strides in digital progress. Meanwhile, the educated class is closely observing the ruling Congress party's stance regarding rising unemployment in the Greater Hyderabad area and the slowdown in local private-sector job opportunities. Securing victory in this constituency hinges critically on the voter registration of graduates from Greater Hyderabad as well as the rural areas of Rangareddy and Mahabubnagar. The Warangal-Khammam-Nalgonda constituency is home to politically active student unions, the unemployed, and a significant number of teacher voters. This constituency encompasses 34 Assembly segments and is influenced by over 400,000 voters. There is deep dissatisfaction among the educated class here regarding delays in past notifications and the job recruitment process. The youth prefer candidates who have a track record of fighting against issues like exam paper leaks. Although a Congress-backed candidate won the previous by-election, the BJP put up a strong fight by securing a significant share of votes. The key strategy this time is to prevent the splitting of the anti-incumbency vote. The Election Commission of India is set to launch a new voter registration drive in the coming months. The party that succeeds in registering a large number of graduates as voters at the grassroots level will have better prospects of winning.


Bandi Sanjay Kumar, Union Minister of State for Home Affairs and BJP National General Secretary, is poised to significantly influence the outcome of these MLC elections. As a leader with immense popularity and a strong mass following within the Telangana BJP, his role will be a major asset for the party. His past struggles regarding the TSPSC paper leaks and unemployment issues, along with his imprisonment during these agitations, have deeply resonated with the youth. Since the youth and the unemployed constitute the primary voter base for the Graduate MLC elections, Bandi Sanjay's active participation in the campaign could lead to a massive shift of votes toward the BJP. He is adept at taking issues—such as the Congress government's unfulfilled promises, delays in unemployment allowances, and the pending job calendar—to the public in his signature style. Party cadres turn out in large numbers for his meetings and rallies, and his strategies are highly effective in mobilizing ABVP and Yuva Morcha units at the booth level during elections. Recently, differences between Bandi Sanjay and Etela Rajender were resolved through the intervention of the BJP high command; their joint roadshows and campaigns have provided the party with "double-engine" strength. Their alliance poses a formidable challenge to opponents, particularly in the North Telangana and Warangal-Khammam-Nalgonda regions. Bandi Sanjay's strategic campaigning played a pivotal role in the BJP achieving historic victories in past MLC elections for the Teachers' and Graduates' constituencies. Backed by that experience, there is confidence that he can steer the BJP to victory in the upcoming electoral contests as well. Bandi Sanjay is not merely an MP or a Union Minister; he is a major crowd-puller for the Telangana BJP. If his aggressive style is combined with the party high command's mantra of unity, it appears certain that the BJP will decisively defeat its rivals in the upcoming MLC battles.



22ND ANNIVERSARY

# నేటిధాత్రి®


తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 14-08-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 127 రూ॥ 6.00


## వందేమాతరం నినాదంతో ముగిసిన పార్లమెంట్ సమావేశాలు

**తొలిసారి ఆరు చరణాల ఆలాపన.. ఉభయసభలు నిరవధిక వాయిదా**



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం ముగిశాయి. లోక్‌సభ ప్రారంభమైన వెంటనే సభ్యులంతా కలిసి వందేమాతరంలోని ఆరు చరణాలను పూర్తిగా ఆలపించారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో పాటు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేశారు.

### జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు

వర్షాకాల సమావేశాలు జూలై 20న ప్రారంభమై ఆగస్టు 13తో ముగిశాయి. సమావేశాల సందర్భంగా పలు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై ప్రతిపక్షాల ఆందోళనలు, విద్యా వ్యవస్థలో సంస్కరణల డిమాండ్లతో సభలో పలుమార్లు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

### వాయిదాల పర్వం.. చివరకు ముగింపు

ప్రశ్నపత్రం లీక్ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు నిలదీశాయి. ఢిల్లీలో యువత ఆందోళన సందర్భంగా జరిగిన లాఠీచార్జిపై కూడా కాంగ్రెస్ సమాధానం కోరింది. దీంతో సభలో పలుమార్లు వాయిదాల పర్వం కొనసాగింది. చివరకు ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో వర్షాకాల సమావేశాలకు తెరపడింది.

### వందేమాతరానికి చట్టపరమైన రక్షణ

వందేమాతరాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, నిరోధించడం శిక్షార్హమైన నేరంగా పేర్కొంటూ తీసుకొచ్చిన నిబంధనలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇటీవల ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలోనే పార్లమెంట్‌లో ఆరు చరణాల వందేమాతర ఆలాపన ప్రాధాన్యత సంతరించుకుంది.




# కల్తీ కొడుకుల తాటతీస్తున్న తుకారాం!

- ఆహార మాఫియాపై కొరడా.. వరుస దాడులతో దడ పుట్టిస్తున్న ఫుడ్ కమిషనర్
- కల్తీ పాలు..నకిలీ ఆహారం..నాసిరకం పదార్థాలపై ఉక్కుపాదం

ముంబై, నేటిధాత్రి:

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ వ్యాపారులపై మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ తుకారాం ముండే కొరడా ఝుళిపిస్తున్నారు. బాధ్యతలు చేపట్టిన కొద్దికాలంలోనే ఆహార భద్రతా ఉల్లంఘనలపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు, దాడులకు ఆదేశాలు జారీ చేశారు.

కల్తీ ఆహారం, కృత్రిమంగా మగ్గించిన పండ్లు, నిషేధిత ఉత్పత్తులు, నాసిరకం పాల ఉత్పత్తులు, అపరిశుభ్ర హోటళ్లు, రెస్టారెంట్లపై అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఆహార నాణ్యత విషయంలో రాజీ పడేది లేదన్న సంకేతాన్ని ముండే చర్యలు స్పష్టం చేస్తున్నాయి.

### నకిలీ పాల ముఠాపై దెబ్బ

కల్తీ పాల తయారీపై జరిగిన దర్యాప్తులో షాంపూ, కాస్టిక్ సోడా వంటి పదార్థాలను ఉపయోగించి సింథటిక్ పాలు తయారు చేస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ తరహా కల్తీ అనేక దశల్లో సరఫరా వ్యవస్థలోకి చేరుతున్నందున మూలాలను గుర్తించే వ్యవస్థ అవసరమని తుకారాం ముండే స్పష్టం చేశారు.

### ఆహార కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు

ఆహార తయారీ కేంద్రాలు, రెస్టారెంట్లు, దుకాణాల్లో పరిశుభ్రతా ప్రమాణాలు, ముడి పదార్థాల నాణ్యత, ఆహార భద్రతా నిబంధనల అమలును అధికారులు పరిశీలిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై సీజ్, కేసులు, స్వాధీనం వంటి చర్యలు చేపడుతున్నారు.

### తొలి రోజుల్లోనే భారీ చర్యలు

తుకారాం ముండే నేతృత్వంలో మే చివరి వారంలో జరిగిన దాడుల్లోనే 53 తనిఖీలు నిర్వహించి, నిషేధిత పదార్థాలు, కల్తీ పాలు, కృత్రిమంగా మగ్గించిన పండ్లు, నాసిరకం పనీర్, అపరిశుభ్ర ఆహార ఉత్పత్తులపై చర్యలు తీసుకున్నట్లు నివేదికలు వెల్లడించాయి.

వసాయి-విరార్ ప్రాంతంలోనూ కల్తీ ఆహారం, నాసిరకం ఐస్‌క్రీమ్, నిషేధిత పదార్థాలపై చర్యలు చేపట్టి భారీగా సరుకును స్వాధీనం చేసుకుని పలు దుకాణాలను మూసివేశారు.

### ఆరోగ్యంతో ఆటలాడితే ఊరుకునేది లేదు

ఆహారం నాణ్యతపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ముండే వ్యవహరిస్తున్నారు. వినియోగదారులు తాము కొనుగోలు చేసే ఆహారం నిబంధనలకు అనుగుణంగా ఉందా లేదా అన్నది తెలుసుకోవడం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేస్తున్నారు.

## పిల్లల ఆరోగ్యంపై ఆటలొద్దు!

- ఆహార ప్యాకెట్లపై హెచ్చరిక లేబుల్స్ తప్పనిసరి
- చేయలేకపోతే మేమే చేస్తాం.. కేంద్రానికి సుప్రీంకోర్టు చురకలు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్లపై స్పష్టమైన హెచ్చరిక లేబుల్స్

05 లో

## ఈసీఐ పేరుతో ఫేక్ మెసేజ్‌లు

**ఓటర్లు అప్రమత్తంగా ఉండాలి: సీఈవో సుదర్శన్‌రెడ్డి**

హైదరాబాద్, నేటిధాత్రి:

ఈసీఐ పేరుతో సైబర్ మోసగాళ్లు ఓటర్లకు నకిలీ సందేశాలు పంపిస్తున్నారని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి హెచ్చరించారు. ఓటర్ వివరాలు సరిపోలడం లేదంటూ సందేశాలు పంపి, దరఖాస్తు తిరస్కరణ



పేరుతో రూ. 5 చెల్లించాలని

05 లో

## తొలి వేతనం.. జవాన్ల సంక్షేమానికి!

- అమరవీరుల కుటుంబాలకు అండగా రాజ్యసభ ఎంపీ చింతకాయల విజయ్
- తొలి నెల వేతనం రూ.3 లక్షలు విరాళంగా అందజేత

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ గొప్ప మనసు చాటుకుని ఆదర్శంగా నిలిచారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులైన ఆర్మీ జవాన్ల కుటుంబాల

05 లో



## ప్లాస్టిక్ భూతం గుప్పిట్లో "లక్ష్మీపురం" మార్కెట్!

- నిబంధనలు కాగితాలకే.. విచ్చలవిడిగా కవర్ల వినియోగం
- గన్నీ సంచుల్లోనే కూరగాయలు తేవాలన్న నిబంధనకు తూట్లు
- తనిఖీలు ఫొటోలకే పరిమితం.. నాలుగు రోజుల హడావుడి తర్వాత షరా మామూలే
- ప్లాస్టిక్ వినియోగాన్ని కట్టడి చేయడంలో మార్కెట్ అధికారుల వైఫల్యం

08 లో

వరంగల్, నేటిధాత్రి:

వరంగల్ నగరంలోని లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌ను ప్లాస్టిక్ భూతం కబళిస్తోంది. నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అడ్డుకోవాల్సిన అధికారులు

## బీసీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు

**1.19 లక్షల యంత్రాల పంపిణీ.. 100 శాతం సబ్సిడీ: మంత్రి పొన్నం**



హైదరాబాద్, నేటిధాత్రి:

బీసీ మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ఉచిత కుట్టుమిషన్ల పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1.19 లక్షల ఆటోమేటిక్ కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నారు. ఒక్కో యంత్రం విలువ రూ.12 వేలు. అర్హుల నుంచి ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మంత్రి తెలిపారు.

# మైనారిటీల అభ్యున్నతే మా లక్ష్యం

**హిందూ..ముస్లింలు నాకు రెండు కళ్లు.. మైనారిటీలకు సముచిత స్థానం కల్పించాం**

**మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, నేటిధాత్రి:

హిందూ..ముస్లింలు తనకు రెండు కళ్లతో సమానమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మైనారిటీలకు విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల్లో సముచిత స్థానం కల్పిస్తూ తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. బంజారాహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన 'మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్'లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### 4 శాతం రిజర్వేషన్.. కాంగ్రెస్ ఘనత

మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 4 శాతం రిజర్వేషన్లు తొలగిస్తామని కొందరు చెప్పారని, ముందుగా గుజరాత్‌లో తొలగించి చూపాలని తాము సవాల్ చేశామని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం రిజర్వేషన్లను పటిష్టంగా అమలు చేసిందన్నారు.

### మైనారిటీలకు సముచిత ప్రాధాన్యం

ఎవరూ అడగకపోయినా మైనారిటీలకు దక్కాల్సిన స్థానాన్ని కల్పించామని రేవంత్‌రెడ్డి అన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చామని, అంతర్జాతీయ బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 స్థాయి ఉద్యోగంతో పాటు రూ.3 కోట్ల నగదు బహుమతి అందించామని తెలిపారు. మహమ్మద్ సిరాజ్ కోసం నిబంధనలు సవరించి డీఎస్పీ ఉద్యోగం కల్పించామని చెప్పారు.



### చదువుతో పాటు నైపుణ్యం అవసరం

మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సీఎం సూచించారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాభివృద్ధి అవసరమని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని చెప్పారు.

"నైపుణ్యం నేర్చుకోండి.. అది మీ జీవితాలను మారుస్తుంది" అని యువతకు పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతోనే తాను తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నానని అన్నారు.

### ఓటు హక్కును కాపాడాలి

ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను తొలగించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బెంగాల్‌లో గెలిచామని, ఇక తెలంగాణను లక్ష్యంగా చేసుకుంటామని కొందరు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గరని అన్నారు.

"గల్లీ గల్లీ తిరగండి.. ఇంటింటికీ వెళ్లండి.. ప్రతి ఒక్కరి ఓటును పరిశీలించండి. ఒక్క అర్హుడు కూడా ఓటు హక్కును కోల్పోకుండా చూడాలి. ప్రతి ఒక్కరూ ఒక రేవంత్‌రెడ్డిగా మారి ఓటు హక్కును కాపాడాలి" అని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### ప్రతిభావంతులకు సన్మానం

'మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్'లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన మైనారిటీ యువతను, మైనారిటీ గురుకుల పాఠశాలల్లో చదివి ఐఐటీ, నీట్‌తో పాటు ఇతర పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఆదేశాలకు విలువ లేదా

**ఆపాలని ఆదేశించినా మళ్లీ ప్లాట్‌లో కట్టడాలు**

- 30 సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- రాజకీయ పలుకుబడితోనే పనులు సాగుతున్నాయా?
- మాజీ కార్పొరేటర్ కుటుంబ సభ్యులపై బాధితుడి ఆరోపణలు

కాశీబుగ్గ, నేటిధాత్రి:

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఎనుమాముల 100 ఫీట్ల రోడ్డులో ప్లాట్ వివాదం ముదురుతోంది. వివాదాస్పద స్థలంలో ఎలాంటి కట్టడాలు చేపట్టవద్దంటూ మున్సిపల్ అధికారులు గతంలోనే ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. తాజాగా మళ్లీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని బాధితుడు వెలిగేటి రవికుమార్ ఆరోపించారు.

వివరాల ప్రకారం.. సదరు స్థలంలో నిర్మాణాలు చేపట్టరాదంటూ 2025

12 లో

# వేలం వెర్రిగా భూముల అమ్మకం!

- ప్రభుత్వ భూముల జాడలేకుండా మాయం.. రాయదుర్గం భూ వేలాన్ని వెంటనే ఆపాలి : సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు

**హైదరాబాద్, నేటిధాత్రి:**

రాష్ట్రంలో ప్రభుత్వ భూములను ఎక్కడ పడితే అక్కడ వేలం వేస్తూ ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. భూముల అమ్మకాలపై ప్రశ్నలు సంధిస్తూ ముఖ్యమంత్రికి ఆయన లేఖ రాశారు.

"ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా? నాడు ప్రభుత్వ భూములు తెలంగాణ జాతి సంపద అని ఉపన్యాసాలు ఇచ్చిన మీరు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలం వేస్తున్నారు" అంటూ హరీశ్‌రావు మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూముల తర్వాత ఇప్పుడు రాయదుర్గం భూములపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఆరోపించారు.

### 10.63 ఎకరాల వేలాన్ని ఆపాలి

రాయదుర్గం పన్మక్త గ్రామంలోని సర్వే నంబర్ 83/1లో ఉన్న 10.63 ఎకరాల హెరిటేజ్ భూమిని ఆగస్టు 17, 21 తేదీల్లో వేలం వేయడానికి ప్రభుత్వం సిద్ధం కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 2020లో ఇదే భూములకు రక్షణ కల్పించాలని కోరుతూ రేవంత్‌రెడ్డి కోర్టును ఆశ్రయించారని గుర్తుచేశారు.

"ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాటనా?" అని ప్రశ్నించారు. హెరిటేజ్ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం వాటినే వేలం వేసేందుకు ఎందుకు తొందరపడుతోందని నిలదీశారు.

### కోర్టులో కేసు ఉండగానే వేలమా?

ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలను ఎకరాకు సుమారు రూ.237 కోట్ల చొప్పున వేలం వేయగా, ఎస్‌బీఐ కోర్టును ఆశ్రయించిందని హరీశ్‌రావు తెలిపారు.



ప్రస్తుతం ఈ వ్యవహారం హైకోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నంబర్‌లో మరో 10.63 ఎకరాలను వేలం వేయడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. భూమిపై అనేక వివాదాలు ఉన్నాయని, అసలు భూమి ఎవరిదో తేల్చకుండానే వేలం వేయడం ఎందుకని నిలదీశారు. "భూమి ఎవరిదో తేల్చలేని ప్రభుత్వం.. భూమిని అమ్మడానికి మాత్రం ఎందుకు తొందరపడుతోంది?" అని ప్రశ్నించారు.

### వెంటనే వేలాలు నిలిపివేయాలి

సుప్రీంకోర్టు సైతం ఆస్తులను పరిరక్షించాల్సిన అవసరాన్ని స్పష్టం చేసిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. వివాదాస్పద భూమిని వేలం వేసి కొత్త హక్కులు సృష్టించడం ఏ విధమైన పరిపాలనా బాధ్యత అని ప్రశ్నించారు.

ఆగస్టు 17, 21 తేదీల్లో జరగనున్న రాయదుర్గం భూ వేలాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సర్వే నంబర్ 83కు సంబంధించిన హెరిటేజ్, రెవెన్యూ, సర్వే, వక్ఫ్ రికార్డులన్నింటినీ బహిర్గతం చేసి సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. హక్కులు, వివాదాలు తేలకముందే భూములను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.

### రియల్ ఎస్టేట్ వ్యాపారిలా కాకుండా సీఎంగా వ్యవహరించాలి

భవిష్యత్ తరాలకు అందించాల్సిన విలువైన హెరిటేజ్ భూములను అమ్మాలని చూడటం దారుణమని హరీశ్‌రావు అన్నారు. "రియల్ ఎస్టేట్ వ్యాపారిలా కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించాలి. అనుముల బ్రదర్స్ ప్రయోజనాల కోసం కాకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ముఖ్యమంత్రిగా ఉండాలి" అని హితవు పలికారు. లేకపోతే చరిత్రహీనుడిగా మిగిలిపోతారని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

## కేసీఆర్ తిరిగి సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు: ఎంపీ వద్దిరాజు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
కాంగ్రెస్ పాలనపై తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయకపోవడం, అభివృద్ధి మందగించడం, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కాకపోవడంతో రైతులు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, కార్మికులు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని ఆరోపించారు.

### కేసీఆర్ పాలనతోనే అభివృద్ధి

కేసీఆర్ హయాంలో రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, ఆసరా, కల్యాణలక్ష్మి వంటి పథకాలతో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి జరిగిందని రవిచంద్ర అన్నారు. కేటీఆర్ పరిశ్రమల శాఖ మంత్రిగా భారీ పెట్టుబడులు తీసుకొచ్చి హైదరాబాద్‌ను ఐటీ, ఫార్మా కేంద్రంగా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. సరిపడా యూరియా, డీఏపీ అందక రైతులు అవస్థలు పడుతున్నారని ఆరోపించారు.

### తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్‌లో పోరాటం

వర్షాకాల సమావేశాల్లో తెలంగాణకు సంబంధించిన పలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఎంఎంటీఎస్ విస్తరణ, కొత్తగూడెం రైల్వే డివిజన్, భద్రాచలం మీదుగా రైల్వే మార్గం విస్తరణ వంటి డిమాండ్లను కేంద్రం ముందు ఉంచామని చెప్పారు.
మామునూరు, ఆదిలాబాద్ విమానాశ్రయాల పనులను వేగవంతం చేయాలని, కొత్తగూడెం, జక్రాన్‌పల్లి విమానాశ్రయాలకు అనుమతులు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. తాడిచర్ల బొగ్గు గనిని సింగరేణికి అప్పగించడంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

### కాంగ్రెస్, బీజేపీపై విమర్శలు

కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని రవిచంద్ర ఆరోపించారు. ప్రాంతీయ పార్టీలను బలహీనపర్చే ప్రయత్నాలు సాగవని స్పష్టం చేశారు.
"బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా.. లేకున్నా తెలంగాణ ప్రజల గొంతును పార్లమెంట్‌లో బలంగా వినిపిస్తుంది. ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం" అని రవిచంద్ర అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయమని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు.

# ఈసీఐ పేరుతో ఫేక్ మెసేజ్‌లు

## ఓటర్లు అప్రమత్తంగా ఉండాలి: సీఈవో సుదర్శన్‌రెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:
ఈసీఐ పేరుతో సైబర్ మోసగాళ్లు ఓటర్లకు నకిలీ సందేశాలు పంపిస్తున్నారని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి హెచ్చరించారు. ఓటర్ వివరాలు సరిపోలడం లేదంటూ సందేశాలు పంపి, దరఖాస్తు తిరస్కరణ పేరుతో రూ.5 చెల్లించాలని కోరుతున్నారని తెలిపారు. వాట్సాప్ లింకుల ద్వారా దరఖాస్తులు పూర్తి చేయాలని చెప్పడంతో పాటు బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఇతర రహస్య సమాచారాన్ని అడుగుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సందేశాలు ఎన్నికల సంఘం లేదా తెలంగాణ ఎన్నికల కార్యాలయం నుంచి రావని స్పష్టం చేశారు. ఫేక్ కాల్స్, సందేశాలకు స్పందించవద్దని, మోసపూరిత సందేశాలు వస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# తొలి వేతనం.. జవాన్ల సంక్షేమానికి!



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ గొప్ప మనసు చాటుకుని ఆదర్శంగా నిలిచారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులైన ఆర్మీ జవాన్ల కుటుంబాల సంక్షేమానికి తన తొలి నెల వేతనాన్ని విరాళంగా అందించారు.
ఎంపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తనకు వచ్చిన తొలి నెల వేతనం రూ.3 లక్షలను సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం అందజేశారు. ఇందుకు సంబంధించిన విరాళం చెక్కును కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజయ్ స్వయంగా అందించారు.
ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తూ, ప్రాణత్యాగాలు చేసిన సైనికుల కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అందులో భాగంగానే తన తొలి వేతనాన్ని అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి అందించినట్లు తెలిపారు.
పదవి చేపట్టిన వెంటనే తొలి నెల వేతనాన్ని సైనికుల కుటుంబాల కోసం వెచ్చించిన విజయ్ నిర్ణయాన్ని పలువురు అభినందిస్తున్నారు. దేశభక్తి, సామాజిక బాధ్యతకు ఆయన చర్య నిదర్శనమని ప్రశంసిస్తున్నారు.

# పిల్లల ఆరోగ్యంపై ఆటలొద్దు!

**●ఆహార ప్యాకెట్లపై హెచ్చరిక లేబుల్స్ తప్పనిసరి**

**●చేయలేకపోతే మేమే చేస్తాం.. కేంద్రానికి సుప్రీంకోర్టు చురకలు**



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్లపై స్పష్టమైన హెచ్చరిక లేబుల్స్ ఏర్పాటు చేయడంపై కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గట్టి హెచ్చరిక చేసింది. "మీరు చేయలేకపోతే మేమే చేస్తాం" అంటూ కేంద్రానికి తేల్చిచెప్పింది.
ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గరాదని ధర్మాసనం స్పష్టం చేసింది. జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కే. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది.

### వినియోగదారులకు తెలుసుకునే హక్కు

అధిక చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వులపై వినియోగదారులకు అవగాహన కల్పించేలా ప్యాకెట్ల ముందు భాగంలో స్పష్టమైన హెచ్చరికలు ఉండాలని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. ఆహార పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా రోజువారీ పరిమితులను పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచించిన విషయాన్ని కోర్టు పరిశీలించింది. ఈ విధానం వినియోగదారులకు తగినంత అవగాహన కల్పిస్తుందా అని ప్రశ్నించింది.

### రెండు వారాల గడువు

గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటని ధర్మాసనం ప్రశ్నించింది. హెచ్చరిక లేబుల్స్ వల్ల ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం పడుతుందని తయారీదారులు అభ్యంతరం వ్యక్తం చేసినా.. వినియోగదారులు తాము తినే ఆహారంలో ఎంత ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వు ఉందో తెలుసుకునే హక్కు కలిగి ఉన్నారని స్పష్టం చేసింది.
హెచ్చరిక ఉన్నప్పటికీ ఉత్పత్తిని కొనాలా వద్దా అనేది వినియోగదారుడి తుది నిర్ణయమని కోర్టు పేర్కొంది. హెచ్చరిక లేబుల్స్‌పై ప్రతిపాదనకు సంబంధించి చర్యలు తీసుకునేందుకు కేంద్రానికి రెండు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణలో అవసరమైతే తుది ఆదేశాలు జారీ చేస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.



# నల్లబెల్లి మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా కొండ బిక్షపతి

## నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం.. సన్మానించిన సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్



వర్ధన్నపేట, నేటిధాత్రి:
వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా కొండ బిక్షపతి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా డోలి శ్యాంసుందర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి గ్రామపంచాయతీ తరఫున ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ మత్స్యకారుల సంక్షేమంతో పాటు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని నూతన పాలకవర్గానికి సూచించారు.



అనంతరం నూతన అధ్యక్షుడు కొండ బిక్షపతి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కుల సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ప్యానల్ పూర్తిస్థాయి మెజార్టీ సాధించడం సంతోషంగా ఉందన్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షేక్ హుస్సేన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షుడు ఎలబోయిన వీరయ్య, డోలి సారయ్య, గ్రామ వార్డు సభ్యుడు ఎలబోయిన సదానందం, మహమ్మద్ జాఫర్, మారిపట్ల బాబు, శ్రీపాది శ్రీనివాస్, బిర్రు రాములు, బిర్రు యాకయ్య, నూతన పాలకవర్గ సభ్యులు చింతకాయల భద్రయ్య, ఎలబోయిన సుధాకర్, తోట రాజేందర్, వంశీ, వాకిటి సతీష్, ఎలబోయిన చంద్రకళ, పొన్నం లింగమ్మ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## స్వచ్ఛతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.. విజేతలకు బహుమతుల ప్రదానం




వరంగల్, నేటిధాత్రి:
పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి. సువాచల అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మేరా యువ భారత్--స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టడంతో పాటు విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.
పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంచడమే కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి మాళవిక, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో కల్యాణలక్ష్మి ఆగింది

## పేదింటి ఆడబిడ్డలకు శాపంగా కాంగ్రెస్ తీరు: సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత కారణంగానే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టే విధించిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు.
పథకాల అమలుపై ప్రభుత్వం హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయకుండా ఆలస్యం చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక ఆ హామీని విస్మరించారని ఆరోపించారు.
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ వర్గాలకు రూ.13 వేల కోట్లకు పైగా వెచ్చించి లక్షలాది మంది ఆడబిడ్డల వివాహాలకు సాయం అందించామని తెలిపారు.
సెప్టెంబర్ 9న జరగనున్న తదుపరి విచారణలోగా ప్రభుత్వం బలమైన కౌంటర్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రత్యేక చట్టబద్ధత కల్పించి స్టే ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లబ్ధిదారులకు నిధులు విడుదలయ్యే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని సబితా ఇంద్రారెడ్డి హెచ్చరించారు.



# గచ్చిబౌలిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అవగాహన సదస్సు, లేబర్ కార్డు నమోదు శిబిరం

శేరిలింగంపల్లి, నేటిధాత్రి:
గచ్చిబౌలి పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ, వడ్డెర బస్తీలో వే ఫర్ లైఫ్ సంస్థ, హెడ్ హెల్డ్ హై ఫౌండేషన్ మరియు అమెజాన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు, నమోదు శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. అసంఘటిత రంగ కార్మికులు, పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ శిబిరంలో ప్రధానంగా తెలంగాణ లేబర్ కార్డు ఉచిత నమోదు ప్రక్రియ చేపట్టి, దాని ద్వారా లభించే బీమా, విద్య, వైద్యం మరియు ఇతర సంక్షేమ ప్రయోజనాల గురించి ప్రజలకు సమగ్రంగా వివరించారు.
అలాగే ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఈ–శ్రమ్ నమోదుతో పాటు పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలపై అవగాహన కల్పించారు. అర్హులైన లబ్ధిదారులకు అక్కడికక్కడే దరఖాస్తు నమోదు ప్రక్రియ పూర్తి చేసి మార్గదర్శకత్వం వహించారు. ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరే వరకు తమ స్వచ్ఛంద సేవలు కొనసాగుతాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అలకుంట తిరుపతి, దశరథ, పాండు, ఓలేపు శ్రీనులతో పాటు స్థానిక గ్రామ సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొని ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు.

# పరకాల సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలి

## భారీ జనసమీకరణతో సీఎం రేవంత్‌రెడ్డికి మద్దతు చాటాలి: డా. పెరుమాండ్ల రామకృష్ణ



పరకాల, నేటిధాత్రి:
ఆగస్టు 16న పరకాలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు భారీ జనసమీకరణతో విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు.
పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. దవాఖానలు, కళాశాలలు, పాఠశాలలు, రహదారులు, ఇందిరమ్మ ఇళ్లతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు.
సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు వంటి సంక్షేమ పథకాలతో ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని చెప్పారు.
ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నాయకత్వంలో సభను విజయవంతం చేయాలని కోరారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పరకాల గడ్డపై కాంగ్రెస్ బలాన్ని చాటాలని డా. రామకృష్ణ పిలుపునిచ్చారు.

# గంజాయిపై పోలీసుల ఉక్కుపాదం

## మొగుళ్లపల్లిలో 532 గ్రాముల గంజాయి పట్టివేత.. యువకుడు అరెస్ట్



మొగుళ్లపల్లి, నేటిధాత్రి:
యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలపై పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక తనిఖీల్లో భాగంగా మొగుళ్లపల్లి పోలీసులు 532 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని ఓ యువకుడిని అరెస్ట్ చేశారు. మొగుళ్లపల్లి ఎస్ఐ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం లక్ష్మీసాయి గార్డెన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా కనిపించిన హనుమకొండ జిల్లా నడికూడ మండలం నార్లాపూర్‌కు చెందిన లిలితండి రవి (22)లిలిను అదుపులోకి తీసుకుని బైక్ తనిఖీ చేయగా.. ట్యాంక్ కవర్‌లో దాచిన గంజాయి బయటపడింది. గంజాయి రవాణాకు ఉపయోగించిన ద్విచక్రవాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
మహారాష్ట్ర నుంచి తీసుకొచ్చి.. జిల్లాల్లో విక్రయం
విచారణలో మహారాష్ట్రలోని చంద్రపూర్‌కు చెందిన సంజయ్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోని కళాశాలలు, యువతకు విక్రయిస్తున్నట్లు రవి వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడిగా భావిస్తున్న సంజయ్ పరారీలో ఉండగా.. అతడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.
ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు రవిని గురువారం కోర్టులో హాజరుపరిచి న్యాయ రిమాండ్‌కు తరలించారు. సమాచారం ఇవ్వండి.. వివరాలు గోప్యంగా ఉంచుతాం డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను ఏమాత్రం ఉపేక్షించబోమని సీఐ డి. మల్లేష్ యాదవ్ తెలిపారు. మాదకద్రవ్యాలపై సమాచారం ఉన్నవారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం తనిఖీలు, దాడులు నిరంతరం కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

# సుబేదారి ఆర్ట్స్ కాలేజీలో నూతన కాకతీయ క్యాంటీన్ ప్రారంభం

## విద్యార్థులు, సిబ్బందికి నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలి: ఎమ్మెల్యే నాయిని..



హన్మకొండ, నేటిధాత్రి:
సుబేదారి ఆర్ట్స్ కాలేజీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాకతీయ క్యాంటీన్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ నిర్వాహకులు శ్రీ దూలం క్రాంతికుమార్ గౌడ్, శ్రీ సుదర్శన్లను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందిస్తూ క్యాంటీన్‌ను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. క్యాంటీన్ అందుబాటులోకి రావడంతో కళాశాల విద్యార్థులు, సిబ్బందికి మెరుగైన ఆహార సదుపాయం అందుబాటులోకి వచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి, లా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సుదర్శన్, పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ నిర్మల, నాన్–టీచింగ్ ఎన్జీవో అధ్యక్షుడు, సుబేదారి యూనిట్ శ్రీ రాజు నాయక్, ఆర్ట్స్ కాలేజ్ టీచింగ్ ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ భిక్షపతి, ఫ్యాకల్టీ సభ్యులు, నాన్–టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీకేఎం కళాశాల గ్రంథాలయానికి రూ.30 వేల విలువైన పుస్తకాలు



**వరంగల్, నేటిధాత్రి:** గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీకేఎం ప్రభుత్వ కళాశాల గ్రంథాలయానికి రూ.30 వేల విలువైన పోటీ, వ్యక్తిత్వ వికాస, పోటీ పరీక్షల పుస్తకాలను సేవా స్ఫూర్తి ఫౌండేషన్, డాక్టర్ ఎస్.వి. నారాయణ స్మారక వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు బుధవారం విరాళంగా అందించారు.గ్రంథాలయాల పితామహుడు ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోషయ్య మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాలను, ఎలక్ట్రానిక్ వనరులను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.ముఖ్య అతిథి ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాదరావు మాట్లాడుతూ పుస్తక పఠనంతో భావవ్యక్తీకరణ, ఏకాగ్రత, మానసిక ఉల్లాసం పెరుగుతాయని తెలిపారు.అనంతరం సేవా స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజర్ రత్నాకర్ ఆధ్వర్యంలో సంస్థ స్థాపకుడు వొంగూరు విజయ భాస్కర్‌రెడ్డి తరపున పుస్తకాలను ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ మండలం నవీన్, గ్రంథపాలకులు ఎస్. అనిల్‌కుమార్, అధ్యాపకులు కెప్టెన్ డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ అయేషా, డాక్టర్ వసుధ, వెంకటేశ్వర్లు, డాక్టర్ పూర్ణచందర్, సురేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడీనీ అరికట్టాలి

**శాయంపేట, నేటిధాత్రి:** హనుమకొండ జిల్లాలో పేదలు సామాన్య ప్రజలు ఎక్కువగా ఉన్నారని. కూలీ పనులు చేసన్తా జీవితశీ గడుపుతున్నారు అలాంటి పేదవారు ప్రైవేట్ ఆసుప త్రులకు వెళ్ళితే అక్కడ సిబ్బంది వారు అన్నీ టెస్ట్ ల పేరుతో విపరీతముగా దోచుకుంటున్నారని ఆసు పత్రికి వెళ్లితే ఏదో ఉందని చెప్పి



బిల్లులు వసూలు చేస్తున్నారని. తెలంగాణ పేదల రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్య క్షుడు ప్రేమన్న పేదలపెన్నిది అన్నా రు.ప్రైవేట్ లేని ఆసు పత్రులు ఉండాలని దోపిడీ లేని ఆసుపత్రులు నిర్మాణం చెయ్యాలని పేదల ప్రాణాల తో చెలగాటం ఆడవద్దని దేవుడి తర్వాత డాక్టర్ దేవు డని అన్నారు. ఈ కార్యక్ర మంలో వరంగల్ జిల్లా ఉమ్మడి ప్రధాన కార్య దర్శి కొట్టే పుష్పరాజ్,ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు సామ ల భాస్కర్. మాతంగి శ్రీను జిల్లా నాయకులు పాల్గొ న్నారు.

## జహీరాబాద్ ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన నామా రవికిరణ్...



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన నామ రవికిరణ్‌ను ఆయన ఝరాసంగం నూతన సర్పంచ్ వినోద బాలరాజ్ హరికిషన్ మహారాజ్ శీను పటేల్ సజ్జన్ నాగేశ్వర్ పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్న వయసులోనే ఆర్యవైశ్య సంఘం వంటి పెద్ద సంస్థకు అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గర్వకారణమన్నారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంఘానికి, సమాజానికి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## మల్లాపూర్ మండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టంపై ఆర్టిఐ వినియోగంపై సిసిఆర్ విజయ్ నేత వివరణ



**మల్లాపూర్, నేటిధాత్రి:** మండలంలో సమాచార హక్కు చట్టం ఆర్టిఐ వినియోగంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని కౌన్సిలర్ ఫర్ సిటిజన్ రైట్స్ సి సి ఆర్ విజయ్ నేత తెలిపారు సమాజంలో పారదర్శకత బాధ్యత పెంచేందుకు ప్రతి పౌరుడు ఆర్టిఐ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ప్రభుత్వ కార్యాలయంలో మరియు గ్రామంలో జరిగే పనులు ఖర్చులు తీసుకుని నిర్ణయాలు ప్రజలకు స్పష్టంగా తెలిసేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు ప్రజలు తమ హక్కులను తెలుసుకొని అవసరమైన సమాచారాన్ని అధికారులను అడగడం ద్వారా అవినీతిని అరికట్టవచ్చని అన్నారు గ్రామ స్థాయి నుండి జిల్లా రాష్ట్రస్థాయి వరకు పారదర్శక పాలన సాధించేందుకు ఆర్టిఐ ఒక శక్తివంతమైన సాధనమని విజయ్ నేత వివరించారు అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రజల్లో అవగాహన పెరగడం అత్యవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా యువత ముందుకు వచ్చి ఆర్.టి.ఐ వినియోగంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం పెరగాలంటే ప్రజలు ప్రశ్నించే సంస్కృతి పెంపొందాలని ఆయన అన్నారు చివరిగా ప్రతి పౌరుడు చట్టాన్ని వినియోగించుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కౌన్సిలర్ ఫర్ సిటిజన్ రైట్స్ విజయ్ నేత కోరారు..

## గుడిబండలో తీరిన మురికి నీటి కష్టాలు.. జెసిబి తో డ్రైనేజీ కాలువ తవ్వకం



**కోదాడ, నేటిధాత్రి:** గ్రామంలో పారిశుద్ధ్య లోపంతో ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యను పరిష్కరించేందుకు గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య తక్షణ చర్యలు చేపట్టారు. గ్రామంలో నిలిచిపోయిన డ్రైనేజీ మురికి నీరు సాఫీగా వెళ్లేందుకు జెసిబి ద్వారా ప్రత్యేకంగా కాల్వ తవ్వించి పూడికతీత పనులను ముమ్మరం చేశారు. గత కొంతకాలంగా సరైన కాలువలు లేక మురికి నీరు రోడ్లపైకి చేరి దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన సర్పంచ్ వెంటనే రంగంలో దిగి జెసిబినిప్పించి నీరు సాఫీగా వెళ్లేలా కొత్త మార్గాన్ని ఏర్పాటు చేయించారు. ఈ అత్యవసర పనుల వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం తప్పిందని తమ ఇబ్బందులు తొలిగాయని గ్రామస్తులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ధార అఖిల, ప్రేమ చంద్ స్థానిక నాయకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాలల మహాధర్నాను విజయవంతం చేయాలి-మేడి అంజయ్య



**సిద్దిపేట, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు, రాష్ట్ర సాంస్కృతిక సారథి ఎలుక దేవయ్య సూచనలతో ఈ నెల 23 ఆదివారం రోజున దుబ్బాక నియోజకవర్గంలోని పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న మాలల మహాధర్నాను విజయవంతం చేయాలని బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ మాలలపై చేసిన అన్యాయం, ఏబీసీడీ వర్గీకరణ, రోస్టర్ విధానం తదితర అంశాల వల్ల మాలలకు జరుగుతున్న నష్టాన్ని నిరసిస్తూ ఈ మహాధర్నా చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయి నాయకులు, సిద్ధిపేట జిల్లా మాల నాయకులు, దుబ్బాక నియోజకవర్గంలోని మాల కుటుంబ సభ్యులు, నాయకులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల శేఖర్ బాబు, దామర శంకర్, రాజ మహేందర్, మాశం బాబు, సంఘం మధు, రాకమ ఆంజనేయులు, రమేష్, సాయి, దొంతుల రాయమల్లు, తిరుపతి, చంద్రయ్య, లక్ష్మణ్, యాస బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణహత్య

▶▶సమాచారం అందిన గంట లోపే పోలీసుల అదుపులో నిందితులు...



**మంగపేట, నేటిధాత్రి:** ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం ఏటూరు నాగారం మండలం రామనగర్ గ్రామాల నడుమ బుధవారం రాత్రి మంగపేట మండలం నరసింహసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని గొందిగూడెం గ్రామానికి చెందిన తాటి శశి కుమార్ (32) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు. గొందిగూడెం గ్రామానికి చెందిన తాటి శశి కుమార్ కమలాపురంకి చెందిన ఓ రైతు వద్ద పనిచేస్తూ వ్యవసాయ పొలంలోని పాకల వద్ద నివాసం ఉంటున్నాడు.ఈ క్రమంలో బుధవారం రాత్రి తోటి పనివాళ్ళతో గొడవ జరిగింది. ఆ గొడవలో కొప్పుల నరసింహారావు, కొప్పుల లక్ష్మి అనే భార్యాభర్తలిద్దరూ తాటి శశి కుమార్ ను గొడ్డలితో నరికి దారుణంగా హత్య చేసి పరారయ్యారు. సమాచారం తెలుసుకున్న మంగపేట ఎస్సై టివిఆర్ సూరి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం హత్యకు పాల్పడ్డ మండలంలోని పూరేడుపల్లి గ్రామానికి చెందిన కొప్పుల నరసింహారావు, కొప్పుల లక్ష్మి లను అదుపులోకి తీసుకుని మంగపేట పోలీస్ స్టేషన్ తరలించారు. మృతి చెందిన తాటి శశి కుమార్ కు భార్య రాధిక, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కాగా హత్య జరిగిన సమాచారం తెలుసుకున్న పోలీసులు గంటలోపే నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పోలీసుల తీరును స్థానికులు అభినందిస్తున్నారు.

## శ్రీరామ హృదయ కలిస పూజ



**కరీంనగర్, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం షానగర్, పందికుంటపల్లి, కిష్టాపూర్ గ్రామాల్లో గురువారం శ్రీరామ హృదయ కలిస పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి డెబ్బై తిరునక్షత్ర మహోత్సవాలను పురస్కరించుకొని గ్రామాలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని నిర్వహించే ఈకార్యక్రమం గ్రామంలో వీధిలో వైభవంగా ఊరేగించి అనంతరం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు ప్రతి ఇంటి నుంచి పూలు పళ్ళు గ్రామంలోని శ్రీరామ నామంతో కలశానికి బియ్యం సమర్పించడం జరిగింది. బియ్యం ప్రసాదాలు గ్రామంలోని అందరికీ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో షానగర్ గ్రామ సర్పంచ్ గునుకొండ శైలజ, పందికుంటపల్లి సర్పంచ్ దయ్యాల లత, కిష్టాపూర్ సర్పంచ్ వేల్పుల మధు, శ్రీరామ కలిశా రామడుగు మండల బాధ్యులు, వెలిచాల మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్రావు, మాజీ సర్పంచులు సైండ్ల నర్సింగ్, గునుకొండ అశోక్ కుమార్, దయ్యాల లత, మాజీ ఎంపిటిసి లు సైండ్ల సువర్ణ, కటకం రాజిరెడ్డి, దయ్యాల వీరమల్లు, చిరుత అంజయ్య, సైండ్ల తిరుపతి, పర్లపెల్లి సురేష్, కొత్త అనిల్, పెంటి శంకర్, జంగిలి రాజిరెడ్డి , బిర్లా వినోద్, పురంశెట్టి లక్ష్మణ్, నిట్టి కనకయ్య, బైరి గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా గురువారం మంచిర్యాల జోన్ పరిధిలోని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్.. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు,వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని అధికారులకు సూచించారు. అనంతరం స్టేషన్‌లో అమలు చేస్తున్న 5ఎస్ విధానం,రికార్డుల నిర్వహణను పరిశీలించారు. దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలు,కేసుల ప్రస్తుత పరిస్థితి,నిందితుల అరెస్టులు, పెండింగ్ కేసులు,వాటి పెండింగ్‌కు గల కారణాలను ఇన్‌స్పెక్టర్ అశోక్,ఎస్సై సంతోష్‌లను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడిన కమిషనర్.. ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను సమీక్షించారు. విధుల్లో ఉన్న బ్లూకోట్స్ సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడి వారి స్థాన వివరాలు, విధుల నిర్వహణపై ఆరా తీశారు. కోర్టు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి,వారి విధులు,కోర్టులో విచారణకు ఉన్న కేసుల వివరాలను తెలుసుకున్నారు. కనిపించేలా పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని ఆదేశించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని, రౌడీషీటర్లు,హిస్టరీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పోలీసు అధికారులు,సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ సూచించారు. సిబ్బంది సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని,వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలో శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల అభివృద్ధికి సీఎం హామీలు ఇవ్వాలి

మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క చిరంజీవి



**పరకాల, నేటిధాత్రి:** ఈ నెల 16న సీఎం రేవంత్‌రెడ్డి పరకాల పర్యటన నేపథ్యంలో నియోజకవర్గ అభివృద్ధికి స్పష్టమైన హామీలు ఇవ్వాలని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క చిరంజీవి కోరారు. పరకాల వ్యవసాయ మార్కెట్‌లో రైతుల కోసం కోల్డ్‌స్టోరేజ్, ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనార్థం ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వ్యవసాయ,
ఉపాధి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు పండ్ల మార్కెట్, చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ అంశాలపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం దృష్టికి తీసుకెళ్లి,
పరకాల అభివృద్ధికి స్పష్టమైన హామీలు తీసుకురావాలని చిరంజీవి విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలి



▶▶సమస్యల సాధన కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహణ

▶▶కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

▶▶యు ఎస్ పీ సి కన్వీనర్ గుండు సురేందర్, కీర్తి నాగయ్య,భూక్య శ్రీను ల డిమాండ్

▶▶ఆరోగ్య పథకం ద్వారా మెరుగైన వైద్య సేవలను అందించాలి

▶▶పి ఆర్ సి, డి ఏ లను తక్షణమే ప్రకటించాలి

**కేసముద్రం, నేటిధాత్రి:** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, కేసముద్రం మండలం ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ ధర్నా లో పాల్గొన్న నాయకులు గుండు సురేందర్, భూక్య శ్రీను కీర్తి నాగయ్యలు మాట్లాడుతూ, పి ఆర్ సి నివేదికను వెంటనే వెల్లడించి, 01-07-2023 నుండి అమలు చేసి ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను కల్పించాలని,ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న ఆరు డి ఏ లను వెంటనే విడుదల చేయాలని,సర్వీస్ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల పెండింగ్ బిల్లులను పూర్తి స్థాయిలో పరిష్కరించి, నెలకు రెండు బిల్లుల చొప్పున క్రమం తప్పకుండా చెల్లింపులు జరపాలని,2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని,ఈ హెచ్ సి టి పథకంలో గత మూడు నెలలుగా ఉద్యోగుల వేతనాల నుండి మినహాయింపులు చేస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఏ ఒక్క ఉద్యోగికి వైద్యం అందడం లేదని, ఈ ఎచ్ సి టీ ను బలోపేతం చేసి అన్ని ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని,అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, కేజీబీవీ, సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీసం బేసిక్ పే అమలు చేయాలని, సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని . కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవు సౌకర్యాలు, హెల్త్ కార్డులు వర్తింపజేయాలని, 2008 డిఎస్సి ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహరాజు, కొమ్ము రాజేందర్, ప్రణయ్ కుమార్, అరుణ్ కుమార్, వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు, ముదిగిరి సదయ్య, భాస్కర్, కడారి శ్రీనివాస్, సతీష్, శ్రీను టి.రమేష్ మోహనకృష్ణ, బద్రు, గంగుల శ్రీనివాస్,గంధసిరి శ్రీనివాస్, రమేష్, చందర్, సురేష్, భీముడు, మదన్మోహన్, సైదులు హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## 16న సీఎం రేవంత్‌రెడ్డి పరకాల పర్యటన..

▶▶భారీ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రేవూరి పిలుపు..



**పరకాల, నేటిధాత్రి:** పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పర్యటన మరింత ఊతమివ్వనుంది. ఈ నెల 16న ముఖ్యమంత్రి పరకాల నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు,నాయకులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా కోట్లాది రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు మరికొన్ని నూతన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మించిన 100 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని,విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేలా నిర్మించిన నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని సీఎం ప్రారంభించనున్నారు. అనంతరం పరకాల పట్టణ కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలను సభకు తరలించేలా సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

▶▶**పటిష్ట ఏర్పాట్లలో అధికారులు....** ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ప్రాంగణం,వేదిక,పార్కింగ్,ట్రాఫిక్ నియంత్రణ,భద్రత,ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేస్తున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

▶▶ప్రజలంతా పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్యే రేవూరి పిలుపు....

పరకాల నియోజకవర్గ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,ముఖ్యమంత్రి పర్యటనతో పరకాలలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు మార్గం సుగమం కానుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని,పరకాల నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం,

▶▶భూ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి:

▶▶ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...



**చిట్యాల, నేటిధాత్రి:** భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలంలోని చల్లగరిగ రెవెన్యూ గ్రామ పరిధిలోని గ్రామాలు, తిరుమలాపూర్ పరిధిలోని గ్రామాలు, అలాగే చిట్యాల హెడ్‌క్వార్టర్ రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన గ్రామసభలు గురువారం చల్లగరిగ గ్రామ ఆవరణలో, తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో, చిట్యాల రైతు వేదికలో నిర్వహించారు. ఈ గ్రామసభలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులిశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రెవెన్యూ భూ సర్వే ద్వారా గ్రామాల్లోని రైతుల భూముల సరిహద్దులతో పాటు గ్రామ సరిహద్దులను కూడా స్పష్టంగా గుర్తించి, పట్టా భూములు, ప్రభుత్వ రెవెన్యూ భూములు, అటవీ భూములను శాస్త్రీయంగా కొలతలు వేసి హద్దులు నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. భూ వివరాలు స్పష్టంగా నమోదు చేసి ప్రతి అర్హత కలిగిన రైతుకు పట్టాదారు పాస్‌బుక్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పట్టాదారు పాస్‌బుక్ ద్వారా రైతులకు రైతుబంధు, రైతుబీమా, పంట రుణాలు పొందడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, ఇతర కొనుగోలు మరియు పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సులభంగా విక్రయించుకునే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భూ సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, సమన్వయంతో నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, అధికారులు పరస్పరం సహకరించి సర్వే విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.డి. సర్వే అధికారి, ఎంపీడీవో, తహసీల్దార్, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి స్మారకర్థం.. విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**జైపూర్, నేటిధాత్రి:** విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు,ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో మాజీ సర్పంచ్ నామాల సత్యవతి--తిరుపతిలు పుస్తకాలను పంపిణీ చేశారు. తండ్రి స్మారకార్థం 14వ జయంతిని పురస్కరించుకుని రామారావుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను అందజేసిన వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని,దానిని సాధించేందుకు క్రమశిక్షణతో కష్టపడాలని సూచించారు. చదువుతో పాటు మంచి ఆలోచనలు, పట్టుదల,క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని, ఇప్పటి నుంచే దానిపై దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాలు అందించడంతో పాటు వారి భవిష్యత్తు లక్ష్యాలపై అవగాహన కల్పించిన ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు సైతం ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి భాస్కర్‌రావు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాళ్లపల్లి భాస్కర్‌రావు గురువారం ఎన్నికయ్యారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల అధ్యక్షులను రాష్ట్ర పార్టీ ప్రకటించింది. అందులో భాగంగా గణపురం మండల శాఖ అధ్యక్షుడిగా భాస్కర్ రావు నియమితులయ్యారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్ లకు భాస్కర్‌రావు కృతజ్ఞతలు తెలిపారుహొమండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తల సమన్వయంతో పనిచేస్తానని ఆయన అన్నారు పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు

## భూక్యా తిరుపతి నాయక్ ను పరామర్శించిన- వినోద్ కుమార్




**కరీంనగర్, నేటిధాత్రి:** మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు మాజీ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ కరీంనగర్ జిల్లా కొత్తపెల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ నాయకులు భూక్యా తిరుపతి నాయక్ తన ఎడమ కాలుకు గతంలో జరిగిన ప్రమాదంలో తన కాలుకు ఫ్రాక్చర్ అయినా కాళ్లకు ఇన్ఫెక్షన్ రావడంతో శస్త్రచికిత్స జరిగిన సందర్భంగా ఇంటికి విచ్చేసి, పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈపరామర్శ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, బిఆర్ఎస్ నాయకులు జక్కుల నాగరాజు, శ్రీనాథ్ గౌడ్, అంజి, విజయేందర్ రెడ్డి, సంపత్ గౌడ్, సాయి, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి.

▶▶ పైలాన్ నిర్మాణ పనులు, నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పరిశీలించిన మంత్రి అనసూయ సీతక్క.

▶▶ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.



**ములుగు, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో ఈ నెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని, నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కి ఇప్పటి వరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని అధికారులను సూచించారు. పైలాన్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలు, కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, పరిసరాల్లో చేపడుతున్న పనులను పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారులు, పార్కింగ్‌తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి ఎనిముల రేవంత్ రెడ్డి ములుగు నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో మేడారం చేరుకుని శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అనంతరం వనదేవతల సన్నిధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వితంతు మహిళలు, ఒంటరి మహిళలకు సంతృప్త స్థాయిలో పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఆగస్టు 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారిని గతంలో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మేడారం కార్యక్రమాల అనంతరం ముఖ్యమంత్రి ములుగు జిల్లా కేంద్రం నకు చేరుకుని, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా మూడు విడతల్లో సుమారు రూ.16 వేల కోట్లతో చేపట్టనున్న హ్యామ్ రోడ్ల పనులకు సంబంధించిన అభివృద్ధి పనుల పైలాన్‌ను గట్టమ్మ సమీపంలో ఆవిష్కరిస్తారని తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి అనుసంధానం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో పెద్ద ఎత్తున రహదారి పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి నూతన కలెక్టరేట్‌కు చేరుకుని తొలుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసే సభలో ప్రజలు, అభిమానులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ములుగు నియోజకవర్గ, జిల్లా ప్రజలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవీందర్ చందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్



**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని ముస్త్యాలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏకరూప దుస్తులు విద్యార్థుల్లో సమానత్వ భావనను పెంపొందించడంతో పాటు, పాఠశాల పట్ల ఆత్మీయతను పెంచుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పావని, సత్యపాల్,రేణుక, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కమలాపూర్ లో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ..



**కమలాపూర్/హనుమకొండ, నేటిధాత్రి:** భారతీయ జనతాపార్టీ కమలాపూర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించినట్లు మండల అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 80 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునేందుకు ఈ దేశ ప్రజల ఐక్యతను చాటేందుకు భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా భారీ ఎత్తున బైక్ ర్యాలీని నిర్వహించినట్లు. దేశ సమైక్యతను దేశ ఐక్యతను సూచించడానికి మరియు కాపాడడానికి భారతీయులందరూ ఏకమవాల్సిన అవసరం ఉందని గల్లీ నుంచి మొదలుకొని ఢిల్లీ వరకు ఒకే నినాదంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ దేశం పై అనేక కుట్రలు చేసినా కూడా భారతీయులందరూ ఒకే తాటిపై నిలుచొని ఇదే మా భారత దేశమని గొంతెత్తి నినదించి నరేంద్ర మోడీ నాయకత్వానికి అండగా ఉన్నారని కులాలకు మరియు మతాలకు అతీతంగా దేశం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు జిల్లా నాయకులు మోర్చా అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం జిల్లా ఇన్‌చార్జ్‌గా ముక్త సంతోష్ కుమార్



**మంచిర్యాల, నేటిధాత్రి:** తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జ్‌గా ముక్త సంతోష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లాలోని వార్డు మెంబర్ల సమస్యలు,కార్యక్రమాలు,సంక్షేమ అంశాలను సమన్వయం చేస్తూ వారి హక్కులు, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరించాలని ఫోరం సూచించింది. వార్డు మెంబర్ల కార్యక్రమాలు,ప్రజా సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలను ఆధునిక డిజిటల్ కమ్యూనికేషన్,సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్‌గా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతికి ముక్త సంతోష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. వార్డు మెంబర్ల హక్కుల పరిరక్షణ,సమస్యల పరిష్కారం,ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

## దేశభక్తి ఏ నినాదం - మేకల ప్రభాకర్ యాదవ్



**కరీంనగర్, నేటిధాత్రి:** భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహం నుండి ఛత్రపతి శివాజీ విగ్రహం వద్దకు బీజేపీ శ్రేణులు జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా కుల మత బేధం లేకుండా జాతీయ భావాన్ని, దేశ భక్తిని పెంపొందించుకోవలన్నారు. ప్రతి ఒక్కరికి దేశం పట్ల, సమాజం పట్ల గౌరవంగా ఉండలని సూచించారు. ప్రతి ఇంటి మీద జాతీయ జెండాలను కట్టుకోవాలాని సూచించారు. దేశ భక్తిని పెంచడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు మామిడిపెల్లి చైతన్య, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, గుంట అశోక్, మండల ఉపాధ్యక్షులు మాదం శివ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బద్ధం లక్ష్మారెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షులు దయ్యాల రాజు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు జంగిలి కరుణాకర్, సీనియర్ నాయకులు దయ్యాల వీరమల్లు, తడగొండ అశోక్, గోపు అనంత రెడ్డి, యువ మోర్చా నాయకులు బండారి శ్రీనివాస్, ఎడవెల్లి లక్ష్మణ్, బీర్ల వినోద్, శ్రీకాంత్, మండల కార్యవర్గ సభ్యులు వేముల రమేష్, పురంశెట్టి మల్లేశం, వంచ మనోజ్, బూత్ అధ్యక్షులు కదారి శ్రీనివాస్, ద్రైవల తిరుపతి, బుర్ర శ్రీధర్, ఎగుర్ల ఎల్లయ్య, పెంచాల అంజి, వెంకటేశం, రామకృష్ణ, లంక నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

▶▶ పరకాల క్లస్టర్ ఏఈఓ శరత్...



**పరకాల, నేటిధాత్రి:** మల్లకపేట గ్రామ రైతులందరూ రేపు ఉదయం 9గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు తప్పనిసరిగా హాజరు కావాలని ఏఈఓ శరత్ సూచించారు. ఇప్పటికే సాగు చేసిన పంటల వివరాలను ఏఈఓకు తెలియజేసి, అవి సక్రమంగా నమోదయ్యాయో లేదో పరిశీలించుకోవాలని కోరారు. పత్తి, మిర్చి,కూరగాయలు,వరి తదితర పంటలు సాగు చేసిన రైతులు వెంటనే తమ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. భూగర్భ జలాల లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో వరికి బదులుగా కందులు, పెసలు, జొన్న, కూరగాయలు, చిరుధాన్యాలు, పొద్దుతిరుగుడు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రైతులందరూ నిర్ణీత సమయానికి గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకుని తమ పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు.

## చిట్యాల గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డీపీఓ.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాలమండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) శ్రీలత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి, కార్యాలయ నిర్వహణ, రికార్డుల భద్రత, శానిటేషన్ గురించి పలు సూచనలు చేయడం ,పంచాయతీ పరిపాలనకు సంబంధించిన అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వార్డు మెంబర్ తౌటం నవీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆ ఐదుగురు వలస కూలీలు గంజాయి సేవించలేదు




**కమలాపూర్, నేటిధాత్రి:** గత మూడు రోజుల క్రితం కమలాపూర్ మండల కేంద్రంలో ఐదుగురు వలస కూలీలు గంజాయి మత్తులో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని కమలాపూర్ ఎస్హెచ్ఓ నవీన్ తెలిపారు. మండల కేంద్రంలో బీహార్ మధ్యప్రదేశ్ యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన వలస కూలీలు ఉపాధి కోసం కూలిపనుల నిమిత్తం తాత్కాలికంగా స్థిరపడ్డారు.

ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి మధ్యప్రదేశ్ కు చెందిన ఐదుగురు కూలీలు గంజాయి సేవించి రోడ్లపైనే ఒకరిపై ఒకరుదాడులకు పాల్పడ్డారని,దాంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురైనరని సోషల్ మీడియాలో వైరల్ అయినా వార్తలో ఎంత మాత్రం నిజం లేదని ఆ ఐదుగురిని అదుపులోకి తీసుకొని వరంగల్ లోని ఎంజీఎం దవాఖాన్ లో డ్రగ్స్ పరీక్షలు చేయించామనీ అట్టి పరీక్షలో వారందరికీ నెగిటివ్ వచ్చిందని వివరించారు. ఇలాంటి వార్తలు ప్రచారం చేయడం వల్ల సమాజం ముఖ్యంగా వారు వారి కుటుంబ సభ్య లు తీవ్ర ఆందోళనలకు గురవుతారని, ఇలాంటి కథనాలు ప్రచారం చేసేటప్పుడు పోలీస్ శాఖ వివరణ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



పరకాల స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా పూర్ణాచారి

**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణ స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడిగా బెజ్జంకి పూర్ణాచారి,ప్రధాన కార్యదర్శిగా మారుపాక విజయ్, కోశాధికారిగా వంగల రమేష్ ఎన్నికయ్యారు. హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు,కార్యవర్గ సభ్యులు,పట్టణ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణాచారి మాట్లాడుతూ స్వర్ణకారుల సంక్షేమం,వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. పట్టణంలోని స్వర్ణకారులందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. స్వర్ణకారుల వృత్తికి ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సంఘం అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు,స్వర్ణకారులు సహకరించాలని పూర్ణాచారి కోరారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారులకు పలువురు నాయకులు,సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ప్రాజెక్టుల రద్దు కుట్రను అడ్డుకోవాలి

▶▶ తెలంగాణ హక్కులపై బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మౌనం ఎందుకు?...

▶▶ జీఆర్ఎంబీ సమావేశాన్ని బహిష్కరించాలన్నది బీఆర్ఎస్ డిమాండ్ కాదు...

▶▶ ప్రాజెక్టుల రద్దు అంశాన్ని ఎజెండా నుంచి తొలగించాలన్నదే మా డిమాండ్...

▶▶ జీఆర్ఎంబీ ఎజెండా నుంచి అంశాన్ని వెంటనే తొలగించాలి...

▶▶ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్...



**సిరిసిల్ల, నేటిధాత్రి:** తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దుకు సంబంధించిన అంశాన్ని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశం ఎజెండా నుంచి వెంటనే తొలగించాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ నెల 18న హైదరాబాద్‌లో జరగనున్న జీఆర్ఎంబీ 18వ సమావేశం నేపథ్యంలో తెలంగాణ ప్రాజెక్టులపై ప్రతికూల నిర్ణయాలు తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వినోద్‌కుమార్ మాట్లాడారు. తెలంగాణలోని పలు ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదించడం, ఆ అంశాన్ని జీఆర్ఎంబీ సమావేశం ఎజెండాలో చేర్చడం ఆందోళనకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు లభించిన చట్టబద్ధమైన అనుమతులను రద్దు చేయాలనే ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రాజెక్టుల అనుమతులు రద్దయితే తెలంగాణ రైతాంగం, సాగునీటి రంగం, రాష్ట్ర భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. తెలంగాణకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఈ అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ఎంపీలందరూ వెంటనే ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని కలిసి, తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దు అంశాన్ని జీఆర్ఎంబీ ఎజెండా నుంచి తొలగించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. పార్లమెంట్‌లోనూ తెలంగాణ ప్రయోజనాల కోసం గట్టిగా మాట్లాడాలని సూచించారు. జీఆర్ఎంబీ బహిష్కరణ డిమాండ్ కాదు జీఆర్ఎంబీ సమావేశాన్ని బీఆర్ఎస్ బహిష్కరించాలని కోరుతోందంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని వినోద్‌కుమార్ విమర్శించారు. సమావేశాన్ని బహిష్కరించడం బీఆర్ఎస్ డిమాండ్ కాదని, తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దుకు సంబంధించిన అంశాన్ని మాత్రమే ఎజెండా నుంచి తొలగించాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించిన ఈ కీలక అంశంపై కేంద్ర ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేస్తే రాష్ట్రంలో తీవ్ర పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నెల 18లోగా తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల పునఃపరిశీలన, రద్దుకు సంబంధించిన ప్రతిపాదనలను ఉపసంహరించుకోవడంతో పాటు, రద్దు అంశాన్ని జీఆర్ఎంబీ సమావేశం ఎజెండా నుంచి తొలగించాలని వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, గూడూరి ప్రవీణ్, సెస్ డైరెక్టర్ కృష్ణ హరి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్ నర్సింహులు, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, కిషన్, జక్కుల నాగరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## లక్షల్లో ప్రజాధనం.. శ్మశానవాటికలు నిరుపయోగం..!

▶▶ శ్మశానవాటికలు నిర్మించినా మెజారిటీ గ్రామాల్లో వినియోగానికి నోచుకోని వైనం.. ఝరాసంగం మండలంలో దుస్థితి...

▶▶ కొన్ని చోట్ల రహదారులు ఉన్నా నిర్వహణ కరువు.. మరికొన్ని చోట్ల రహదారులే లేవు...



▶▶ నిర్మాణాలు జరిగాయి.. వినియోగం మాత్రం లేదు.

**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలంలోని పలు గ్రామాల్లో హిందూ శ్మశానవాటికల పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. ప్రజల చివరి మజిలీ కోసం లక్షలాది రూపాయల ప్రజాధనంతో శ్మశానవాటికలను నిర్మిస్తున్నప్పటికీ, మెజారిటీ గ్రామాల్లో నిర్మించిన శ్మశానవాటికలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం చర్చనీయాంశంగా మారింది. నిర్మాణాలు పూర్తయినా వాటికి సరైన రహదారి, నిర్వహణ, మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలకు ఉపయోగపడని పరిస్థితి నెలకొంటోంది. నిర్మాణం జరిగింది.. వినియోగం మాత్రం లేదు మండలంలోని పలు గ్రామాల్లో శ్మశానవాటికల నిర్మాణానికి నిధులు వెచ్చించి పనులు చేపట్టినా, వాటిని ప్రజలు ఎందుకు వినియోగించడం లేదనే అంశంపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొన్ని గ్రామాల్లో పాత శ్మశానవాటికలనే ఉపయోగిస్తుండగా, కొత్తగా నిర్మించిన శ్మశానవాటికలు ఖాళీగా కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.



▶▶ రహదారి ఉన్నా.. నిర్వహణ కరువు...

కొన్ని శ్మశానవాటికలకు రహదారి సౌకర్యం ఉన్నప్పటికీ సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారుతున్నాయి. పిచ్చిమొక్కలు. చెత్తాచెదారం పెరిగిపోవడం, పరిశుభ్రత లేకపోవడం, విద్యుత్ దీపాలు, నీటి సౌకర్యం వంటి మౌలిక వసతులు సరిగా లేకపోవడంతో ప్రజలు వినియోగించేందుకు ఆసక్తి చూపడం లేదని గ్రామస్థులు అంటున్నారు.

▶▶ **మరికొన్ని చోట్ల రహదారే లేదు...** మరోవైపు కొన్ని గ్రామాల్లో శ్మశానవాటికలకు వెళ్లేందుకు కనీస రహదారి సౌకర్యం కూడా లేదు. దీంతో నిర్మించిన శ్మశానవాటికలు ఉన్నప్పటికీ వాటిని చేరుకోవడమే కష్టంగా మారింది. ముఖ్యంగా వర్షాకాలంలో మృతదేహాలను అక్కడికి మరింత ఇబ్బందికరంగా తరలించడం ఉంటోందని ప్రజలు ఆవేదన వ్యక్తం




**లక్షల్లో ఖర్చు.. ప్రయోజనం ఎక్కడ....** శ్మశానవాటికల నిర్మాణం, అభివృద్ధి కోసం ప్రజాధనం ఖర్చు చేస్తున్నప్పటికీ, నిర్మించిన వాటిలో మెజారిటీ శ్మశానవాటికలు వినియోగంలోకి రాకపోతే ప్రజాధనం లక్ష్యం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిర్మాణంతోనే బాధ్యత పూర్తయిందా? లేక ప్రజలు వినియోగించే విధంగా రహదారి, నీరు, విద్యుత్, పరిశుభ్రత తదితర సౌకర్యాలు కల్పించి నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందా? అనే చర్చ స్థానికంగా జరుగుతోంది.

▶▶ **అధికారులు వాస్తవ పరిస్థితిని పరిశీలించాలి...** మండలంలోని ప్రతి గ్రామంలో నిర్మించిన శ్మశానవాటికలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్ని శ్మశానవాటికలు నిర్మించారు? వాటిపై ఎంత ప్రజాధనం ఖర్చు చేశారు? వాటిలో ఎన్ని ప్రస్తుతం వినియోగంలో ఉన్నాయి? ఎన్ని నిరుపయోగంగా ఉన్నాయి? వినియోగం లేకపోవడానికి కారణాలేమిటి? అనే అంశాలపై సమగ్రంగా పరిశీలించాలని కోరుతున్నారు.

▶▶ **ప్రజాధనం సద్వినియోగం కావాలి...** నిర్మించిన శ్మశానవాటికలకు అవసరమైన రహదారులు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రహరీ, అంతర్గత రహదారి, విద్యుత్ దీపాలు, నీటి సౌకర్యం, దహనవాటిక షెడ్లు, పరిశుభ్రత వంటి మౌలిక వసతులు కల్పించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల చివరి మజిలీ కోసం ఖర్చు చేస్తున్న ప్రజాధనం కేవలం నిర్మాణాలకే పరిమితం కాకుండా, అ శ్మశానవాటికలు వాస్తవంగా ప్రజల వినియోగంలోకి వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అంతర్జాతీయ యువ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవీ ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు

▶▶ ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎంహెచ్ఓ డా. ఎ. అప్పయ్య...



**హన్మకొండ, నేటిధాత్రి:** అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లాలో హెచ్ఐవీ/ఎయిడ్స్, ఎస్టీఐలపై నిర్వహిస్తున్న విస్తృత (ఇంటెన్సిఫైడ్) ఐఈసీ ప్రచార కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎ. అప్పయ్య బుధవారం ప్రభుత్వ టీబీ ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. ఎ. అప్పయ్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా యువతకు డిజిటల్ మాధ్యమాల ద్వారా హెచ్ఐవీకి సంబంధించిన సమగ్ర సమాచారం, సేవలను నాకో (జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ) రూపొందించిన “బ్రేక్ ఫ్రీ యాప్” ద్వారా పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా యాప్‌కు సంబంధించిన క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను అధికారులు, అతిథులు ఆవిష్కరించారు. అనంతరం అడిషనల్ డీఎంహెచ్ఓ డా. మదన్‌మోహన్ రావు మాట్లాడుతూ ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు జిల్లాలో విస్తృత స్థాయిలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 181 గ్రామాలతో పాటు పాఠశాలలు, కళాశాలలు, మహిళా సంఘాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు, ముఖ్యంగా యువతకు హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు, సామాజిక వేత్త ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నేటి యువత హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై సరైన సమాచారాన్ని తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. అపోహలకు దూరంగా ఉండి, శాస్త్రీయమైన సమాచారాన్ని తెలుసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో యువత కీలక భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవి, ఆర్ఎంఓ డా. వెంకట రమణ, డీటీసీఓ డా. ప్రదీప్ రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి, డెమో అధికారులు అశోక్ రెడ్డి, రామకృష్ణ, కమలాకర్, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి శ్రీనివాస్, కౌన్సిలర్ రాపర్తి సురేష్, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ సంకల్పం

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.
- మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి.
- స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి.
- ములుగు పర్యాటక సంపద మహిళల ఆర్థికాభివృద్ధికి అవకాశాల గని.
- మహిళా వ్యాపారాలకు కొత్త దిశగా 'ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్'.
- మహిళా శక్తిని వ్యాపార శక్తిగా మార్చడమే లక్ష్యం.



**ములుగు, నేటిధాత్రి:** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం సహాయక సంఘాల సభ్యులను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని,మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉపాధి కల్పించే ఉన్నత స్థాయికి చేరుకోవాలని,మహిళా వ్యాపారాలకు కొత్త దిశగా ఇంక్యుబేటర్ కార్యక్రమం నూతన వేదికగా మారుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ తెలంగాణ ఆధ్వర్యంలో బిట్స్ పిలానీ హైదరాబాద్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ సహకారంతో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్ అవగాహన, ప్రణాళిక కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యాపారాలను గుర్తించి, వాటిని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార నిర్వహణ, మార్కెటింగ్, ఆర్థిక సహకారం అందించాలని ప్రధాన ఉద్దేశంతో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 మహిళా ఆధారిత వ్యాపారాలను గుర్తించి, వాటి సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా మహిళలను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అర్హత కలిగిన మహిళా వ్యాపారవేత్తలకు వ్యాపార విస్తరణ, మార్కెటింగ్, యంత్రాలు, పరికరాలు, ముడిసరుకు తదితర అవసరాల కోసం రూ.లక్ష నుంచి రూ.15 లక్షల వరకు గ్రాంట్ పొందే అవకాశం తో గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ తెలంగాణ ఆధ్వర్యంలో బిట్స్ పిలానీ హైదరాబాద్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ సహకారంతో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్ ద్వారా ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం అందించనున్నారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమైతే కుటుంబం బాగుపడుతుందని, కుటుంబాలు బాగుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళల సామర్థ్యంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అపారమైన నమ్మకం ఉందని, అందుకే మహిళా సంఘాలకు వివిధ వ్యాపార, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారిని పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. వడ్డీలేని రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు మహిళా సంఘాలు తీసుకున్న రుణాలపై వడ్డీని ప్రభుత్వం క్రమం తప్పకుండా చెల్లిస్తోందని, ములుగు జిల్లాలో ఇప్పటివరకు సుమారు రూ.13 కోట్ల వడ్డీ మొత్తాన్ని మహిళలకు తిరిగి చెల్లించినట్లు వెల్లడించారు.మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు మండల సమాఖ్యలకు బస్సులను అందించి ఆదాయ మార్గాలను సృష్టిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హత కలిగిన ఒంటరి, వితంతు మహిళలకు పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ఆగస్టు 16వ తేదీన శ్రీ సమ్మక్క--సారలమ్మ సన్నిధి నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు.అర్హులైన వారిని గుర్తించి ఆగస్టు 31వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల కోసం పోరాడి వనదేవతలుగా కొలువుదీరిన సమ్మక్క--సారలమ్మ మహిళలందరికీ గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు.మహిళలు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా సొంత వ్యాపారాలను ఏర్పాటు చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని, తద్వారా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. బిట్స్ పిలానీ సహకారంతో అందించే శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి మండలం నుంచి వ్యాపారం పట్ల ఆసక్తి, వినూత్న ఆలోచనలు కలిగిన మహిళలను గుర్తించి శిక్షణకు ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్న వ్యాపారంతో ప్రారంభించి సరైన శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలను అందిపుచ్చుకుంటే మహిళలు విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగవచ్చని అన్నారు.ములుగు జిల్లాలోని అపారమైన ప్రకృతి, పర్యాటక సంపదను మహిళల ఆర్థికాభివృద్ధికి అనుసంధానం చేయాలని మంత్రి సూచించారు. మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ, రామప్ప దేవాలయం, లక్నవరం సరస్సు, బొగత జలపాతం, గోదావరి తీరం, దట్టమైన అడవులతో జిల్లా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్లు, మొబైల్ టిఫిన్ కేంద్రాలు, స్థానిక ఆహార ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానికంగా లభించే ఇప్పపువ్వు, అరటి, మిరప తదితర ఉత్పత్తులకు విలువ జోడించి ప్యాకేజింగ్, మార్కెటింగ్ చేయడం ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం సమకూరుతుందని తెలిపారు. మహిళా సంఘాల విజయగాథలను ఇతర మహిళలకు స్ఫూర్తినిచ్చేలా ప్రత్యేక మాసపత్రికను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. చిన్న స్థాయి నుంచి వ్యాపారవేత్తలుగా ఎదిగిన మహిళలు చేపట్టిన వ్యాపారాలు, సాధించిన విజయాలను అందులో ప్రచురిస్తామని చెప్పారు. గ్రామ, మండల స్థాయిలో విజయవంతమైన మహిళా వ్యాపారవేత్తలను గుర్తించి వారి విజయగాథలను సెర్ప్‌కు పంపించాలని, ఫొటోలు, కథనాలు, వీడియోల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు చేరవేయాలని అధికారులను సూచించారు.ములుగు జిల్లా భవిష్యత్తులో ప్రధాన పర్యాటక, విద్యా, వైద్య కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, సమ్మక్క--సారక్క కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయం వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలతో జిల్లాలో వ్యాపార అవకాశాలు మరింత విస్తరిస్తాయని తెలిపారు. ఈ అవకాశాలను మహిళా సంఘాలు అందిపుచ్చుకునేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సుమారు రూ.1 కోటి 50 లక్షల తో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకును ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా వ్యాపారవేత్తలుగా, మరికొందరికి ఉపాధి కల్పించే శక్తిగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీఆర్డీఓ రవీందర్, బిట్స్ పిలానీ ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్ ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కృష్ణ,జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె. అనూష, డీపీఎంలు, ఏపీఎంలు, సీపీలు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి

- ప్రతి ఇంటి నంబర్‌ను జియోట్యాగ్ చేయాలి...
- జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్.



**హన్మకొండ, నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని సాధించేలా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రతి ఇంటి నంబర్‌ను జియోట్యాగ్ చేయడంతో పాటు కొత్త నిర్మాణాలు, ఆస్తుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పన్నుల పరిధిని విస్తరించాలని సూచించారు. బుధవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్నతో కలిసి ట్యాక్సేషన్, రెవెన్యూ అధికారులతో ప్రత్యేక అధికారి సమీక్ష నిర్వహించారు. సర్కిల్ వారీగా ఆస్తి పన్నుల వసూళ్లు, కొత్త నిర్మాణాల గుర్తింపు, ప్రభుత్వ భవనాల రీ-అసెస్‌మెంట్, కమర్షియల్, నాన్ కమర్షియల్ భవనాలకు పన్నుల విధింపు, ఆన్ కలెక్టబుల్ డిమాండ్లు, డబుల్ అసెస్‌మెంట్లు, వీఎల్‌టీ వసూళ్లు, ప్రాపర్టీ రివిజన్, డ్రోన్ సర్వే, జియోట్యాగింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి ఇంటి నంబర్‌ను జియోట్యాగ్ చేసి, ఆస్తికి సంబంధించిన పూర్తి వివరాలను డిజిటల్ రికార్డుల్లో అనుసంధానం చేయాలని ఆదేశించారు. డ్రోన్ సర్వే ద్వారా గుర్తించిన నిర్మాణాలు, ఆస్తుల వివరాలను క్షేత్రస్థాయి రికార్డులతో సరిపోల్చి, పన్ను పరిధిలోకి రాని భవనాలను గుర్తించాలని సూచించారు. ప్రాపర్టీ రివిజన్ ప్రక్రియను వేగవంతం చేసి, కొత్తగా ఏర్పడిన ఆస్తులు, నిర్మాణాల్లో వచ్చిన మార్పులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు.ప్రభుత్వ భవనాల అసెస్‌మెంట్లను కూడా నిబంధనల మేరకు పునఃపరిశీలించాలని, కమర్షియల్, నాన్ కమర్షియల్ భవనాలను స్పష్టంగా గుర్తించి సంబంధిత కేటగిరీ ప్రకారం పన్నులు విధించాలని సూచించారు. నిబంధనల ప్రకారం సెల్ టవర్లు ఉన్న భవనాలను కమర్షియల్ కేటగిరీ కింద పరిగణించి పన్నులు విధించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఒకే ఆస్తికి రెండు అసెస్‌మెంట్ నంబర్లు ఉన్న డబుల్ అసెస్‌మెంట్లను ప్రత్యేకంగా గుర్తించి, వాటి పూర్తి వివరాలను వారం రోజుల్లోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆన్ కలెక్టబుల్ డిమాండ్లను క్షుణ్ణంగా పరిశీలించి, వసూలుకు అవకాశం ఉన్న బకాయిలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వసూలు కాని బకాయిలకు ఆర్ఆర్ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.నగర పరిధిలోని ప్రతి ప్లాట్‌ను గుర్తించి నిబంధనల మేరకు వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ వసూలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వీఎల్‌టీకి సంబంధించిన పెండింగ్ అంశాలను వేగంగా పరిష్కరించి, 25 టైమ్స్ పెనాల్టీ మినహాయింపునకు సంబంధించిన పెండింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.టాప్ డిఫాల్టర్లపై ప్రత్యేక దృష్టి సారించి బకాయిల వసూళ్లకు కార్యాచరణ రూపొందించాలని, పెద్ద మొత్తంలో పన్ను బకాయిలు ఉన్న ఆస్తుల వివరాలను సర్కిల్ వారీగా పరిశీలించాలని సూచించారు. పన్నుల వసూళ్లలో వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయిలో పర్యటించాలని తెలిపారు.గ్రేటర్ వరంగల్‌లో జిఐఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రతి ఆస్తి, ఇంటి నంబర్, రహదారి, ప్రభుత్వ స్థలం, మున్సిపల్ ఆస్తి తదితర వివరాలను డిజిటల్ మ్యాపింగ్‌తో అనుసంధానం చేయాలని చాహత్ బాజ్‌పాయ్ సూచించారు. భవిష్యత్‌లో పన్నుల నిర్వహణతో పాటు పట్టణ ప్రణాళిక, మౌలిక వసతుల అభివృద్ధి, ఆస్తుల పరిరక్షణకు జిఐఎస్ సమాచారం ఉపయోగపడేలా సమగ్ర డేటాబేస్ రూపొందించాలని అన్నారు.జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ పన్నుల వసూళ్ల లక్ష్యాలను సర్కిల్, వార్డు స్థాయిలో విభజించి, రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కొత్త అసెస్‌మెంట్లు, పెండింగ్ బకాయిలు, వీఎల్‌టీ, డబుల్ అసెస్‌మెంట్లు, కమర్షియల్ భవనాల గుర్తింపు వంటి అంశాలపై రెవెన్యూ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు. ఆస్తుల జియోట్యాగింగ్, పన్నుల అసెస్‌మెంట్, వసూళ్ల ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.సమీక్షలో ఆదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు బిర్రు శ్రీనివాస్, ప్రసన్నారాణి, ట్యాక్సేషన్ అధికారి రామకృష్ణ, ఐటి మేనేజర్ రమేష్, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టేకుమట్ల లో ఘనంగా తిరంగా ర్యాలీ

- విద్యార్థుల్లో వెల్లివిరిసిన దేశభక్తి...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** నరేంద్ర మోదీ పిలుపు మేరకు, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు టేకుమట్ల మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టేకుమట్ల హై స్కూల్ స్కూల్ నుండి టేకుమట్ల బస్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులు వందేమాతరం ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. వివిధ దేశభక్తి, జాతీయతను ప్రతిబింబించే వేషధారణల్లో విద్యార్థులు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. త్రివర్ణ పతాకాన్ని చేతబూని విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, ఉత్సాహం ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారతదేశం పట్ల తమకున్న గౌరవాన్ని, జాతీయ పతాకంపై ఉన్న అభిమానాన్ని విద్యార్థులు ఘనంగా చాటుకున్నారు.ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, "విద్యార్థులే దేశ భవిష్యత్తు. విద్యార్థుల శక్తి, ప్రతిభ, క్రమశిక్షణ, దేశభక్తితోనే భారతదేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది" అని అన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ భావాలు పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బండారు సమ్మయ్య పాల్గొన్నారు

# రూ. 30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మౌలిక వసతుల కల్పన: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్...




**కుత్బుల్లాపూర్, నేటిధాత్రి:** ప్రజల మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని రంగారెడ్డి నగర్‌లో రూ.30 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కాలనీల్లో రోడ్ల సమస్య పరిష్కారానికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల ప్రాథమిక అవసరాలను పట్టించుకోకుండా, కాలనీల్లో కనీస సదుపాయాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత ఇస్తూ నిధులు విడుదల చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీలలో మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని, రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతే శ్రీనివాస్ యాదవ్, జి. రమేష్, బాలరాజు, రమేష్ మంజూల్కర్, కాజా బాయ్, తిమ్మయ్య, పురుషోత్తం, మాధవి, నయీమ్, ఆనంద్ గౌడ్, షకీర్, మల్లం శ్రీను, నారాయణ, రాకేష్, జ్ఞానేశ్వర్ రెడ్డి, తోకలా శ్రీనివాస్, శ్యామల, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీసీ రోడ్ల పనులు ప్రారంభం కావడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# సంగెం నరసయ్య మృతి పట్ల మున్సిపల్ చైర్ పర్సన్ సంతాపం



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణానికి చెందిన సంగెం నరసయ్య మరణించగా మృతదేహానికి నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్, టీపీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# మహాముత్తారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సంకీర్త్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లాలో పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గురువారం మహాముత్తారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, కేసులను నాణ్యతతో దర్యాప్తు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# వరికి బదులు ఆరుతడి పంటలే శ్రేయస్కరం

- రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి...
- ఏ.డీ.ఏ అవినాష్‌వర్మ...



**పరకాల, నేటిధాత్రి:** ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం,వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరి సాగును తగ్గించి ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని పరకాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జె.అవినాష్‌వర్మ సూచించారు.ముందస్తు జాగ్రత్తగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే నీటి,విద్యుత్ కొరత సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు.పరకాల డివిజన్ పరిధిలోని పరకాల,నడికూడ,శాయంపేట,ఆత్మకూరు,దామెర మండలాల రైతులను ఉద్దేశించి గురువారం ఆయన ప్రకటన విడుదల చేశారు.సాధారణ వర్షపాతంతో పోలిస్తే ప్రస్తుతం వర్షపాతం తక్కువగా నమోదవుతున్నందున రైతులు వరి సాగును తగ్గించి తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కంది, పెసర, మినుము, మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు, వేరుశనగ, కొర్రలు, రాగులు, సజ్జలు వంటి పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు.తక్కువ కాలంలో చేతికి వచ్చే ఈ పంటల ద్వారా భూమిలో ఉన్న తేమను సమర్థవంతంగా వినియోగించుకుని మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రస్తుత ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ఆరుతడి పంటలను సాగు చేసి లాభాలు పొందాలని కోరారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల, నేటిధాత్రి:** గురువారం జగిత్యాల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లోని ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు.
జగిత్యాల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆగష్టు15 స్వాతంత్ర దినోత్సవానికి సంబంధించిన వేదిక నిర్మాణం, పతాకావిష్కరణ స్థలం, సాంస్కృతిక కార్యక్రమాల ప్రాంగణం, స్టాల్స్, పార్కింగ్, భద్రతా చర్యలు వంటి అంశాలను ప్రత్యక్షంగా సమీక్షించారు.జిల్లావ్యాప్తంగా జరిగే కార్యక్రమాలకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.రెవెన్యూ, పోలీస్ ,డి ఆర్ డి ఓ మరియు మున్సిపల్ సంబంధిత అధికారులతో సమన్వయం పెంచుతూ భద్రతా బందోబస్తును, ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని సూచించారు.ఆహ్వానితులకు, విద్యార్థులకు, ప్రజలకు అవసరమైన నీటి సదుపాయాలు, వైద్య సిబ్బంది, శానిటేషన్ వ్యవస్థలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు.పతాకావిష్కరణ అనంతరం జరిగే అట్టహాసపూరిత పరేడ్, శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు.విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆమె సూచించారు.ప్రభుత్వ గౌరవాన్ని నిలబెట్టేలా అన్ని ఏర్పాట్లు నాణ్యతతో చేయాలని అన్నారు.జిల్లా ప్రజలంతా స్వాతంత్ర దినోత్సవ దినోత్సవాన్ని గౌరవంగా, దేశభక్తి వాతావరణంలో జరుపుకోవాలని ఆహ్వానించారు.
ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, డిఆర్డిఏ రఘువరన్, డిపి ఆర్ వో శ్రీధర్, సంబంధిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.వో కిషన్, ఎమ్మార్వో రామ్మోహన్, రెవిన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, డిఆర్డిఎ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# సేకరించని ఎన్యూమరేషన్ ఫారమ్‌ల వివరాలను వెంటనే వెల్లడించాలి

- డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఇంకా సేకరించబడని లేదా గుర్తించబడిన ఎన్యూమరేషన్ ఫారమ్‌లకు సంబంధించిన పూర్తి వివరాలను జిల్లా ఎన్నికల అధికారులు వెంటనే వెల్లడించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ డిమాండ్ చేశారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అందకపోవడం వల్ల అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా ముసాయిదా ఓటర్ల జాబితాలో తన పేరును కోల్పోకుండా ఎన్నికల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ స్టేషన్ వారీగా సేకరించని ఎన్యూమరేషన్ ఫారమ్‌ల జాబితా, ఫారమ్ సేకరించబడకపోవడానికి గల కారణాలు, అలాగే సంబంధిత ఓటర్ల చిరునామాలు అందుబాటులో ఉన్న సంప్రదింపు వివరాలను అందించాలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారిని బట్టు కరుణాకర్ కోరారు. ఇల్లు తాళం వేసి ఉండటం, ఓటరు వేరే ప్రాంతానికి మారడం, చిరునామా గుర్తించలేకపోవడం తదితర కారణాలతో ఫారమ్‌లు సేకరించబడని ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా గుర్తించి, వారికి మరోసారి అవకాశం కల్పించాలని అన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు. సాంకేతిక లేదా ప్రక్రియాపరమైన కారణాల వల్ల ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకూడదు" అని బట్టు కరుణాకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు బిఎల్ ఏ లు పార్టీ ప్రతినిధులు సమన్వయ బృందాలు స్థానిక స్థాయిలో ఓటర్లను గుర్తించి, వారికి అవగాహన కల్పించి, అవసరమైన ఫారమ్‌లను సమర్పించేలా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సర్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా అర్హత కలిగిన ప్రతి ఓటరుకు న్యాయం జరిగే విధంగా కొనసాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాట్ల శీను ,మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, చైర్మన్ అంబాల శీను, కౌన్సిలర్ రాజు నాయక్, బౌతూ రాజేష్, వెంకీ యాదవ్, కనకం రమేష్, చల్ల రేణుక,పరమేశ్వరి,మాలతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ BLAలకు, సీనియర్ నాయకులకు ఘన సన్మానం



**కుత్బుల్లాపూర్, నేటిధాత్రి:** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు SIR 2026 కార్యక్రమంలో విశేష సేవలు అందించిన నిజాంపేట్, బండారి లేఔట్, బాచుపల్లి డివిజన్ల కాంగ్రెస్ పార్టీ BLAలను, సీనియర్ నాయకులను గురువారం ఘనంగా సన్మానించారు. మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, SIR ప్రోగ్రామ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మిథున్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డిలతో కలిసి నాయకులకు, కార్యకర్తలకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ.. SIR కార్యక్రమంలో అహర్నిశలు శ్రమించిన BLAలకు, డివిజన్ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ఇదే నిబద్ధతతో పనిచేసి, నూతన ఓటర్ల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి



- ఒకటో వార్డు నుంచి భారీగా తరలిరావాలి...

**పరకాల, నేటిధాత్రి:** ఈ నెల 16న సీఎం రేవంత్‌రెడ్డి పరకాల పర్యటన సందర్భంగా గొర్ల అంగడిలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఒకటో వార్డు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఒకటో వార్డు కాంగ్రెస్ ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం నిర్వహించి,ప్రజలను పెద్ద సంఖ్యలో సభకు తరలించేలా వార్డుల వారీగా ఇన్‌చార్జ్‌లను నియమించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్‌చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నాయకత్వంలో పరకాల నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు.సీఎం పర్యటనతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు,సమన్వయ కమిటీ సభ్యుడు,మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్,ఒకటో వార్డు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మడికొండ సంపత్,బొచ్చు భాస్కర్,ఒంటెరు సుధాకర్,మద్దెల భద్రయ్య,దుబాసి తిరుపతి,బజారు శంకర్,మంద ఆనంద్‌కుమార్,ఒంటెరు ప్రణీత్,జూపాక కిషన్,బొచ్చు అంజి,కోడెపాక రాకేష్,ఇనగాల రాకేష్,మడికొండ నవీన్,మడికొండ మహేష్,దుబాసి రానాప్రతాప్,దుబాసి దామోదర్,సంఘీ అభిలాష్, జస్వంత్,ఒంటెరు సారయ్య,ఒంటెరు రజిత,సంఘీ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# పొలంబడి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహణ

ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి: మండలంలోని వర్షకొండ లో మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ప్రత్యక్ష అనుభవం ద్వారా వ్యవసాయం రైతుల కష్టాలు పంటలు సాగు విధానాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సమీపంలోని వరి పొలాలను సందర్శించి వరి నాట్లు వేసే విధానం నారు పెంపకం పొలాన్ని సిద్ధం చేయడం నీటి వినియోగం ఎరువుల వినియోగం, పంట సంరక్షణ, దిగుబడి తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు అనంతరం విద్యార్థులు రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వ్యవసాయంలో ఎదురయ్యే సమస్యలు, రైతులు పడే శ్రమ, పంట సాగుకు అయ్యే ఖర్చులు, వాతావరణ పరిస్థితుల ప్రభావం తదితర



విషయాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు విద్యార్థులకు వ్యవసాయ ప్రక్రియను సులభంగా వివరించరు ఈ సందర్భంగా రైతు మీరా రాజేష్ విద్యార్థులతో మాట్లాడుతూ రైతుల కష్టాన్ని, ఆహార ధాన్యాల విలువను వివరించారు. రైతుల శ్రమ వల్లనే మనకు ప్రతిరోజూ ఆహారం లభిస్తుందని, రైతులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అచ్చా విజయభాస్కర్, ఉపాధ్యాయురాలు రజిత మేడం, విద్యార్థినీ విద్యార్థులు మరియు రైతు మీరా రాజేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలలో చదివే విషయాలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా వారి అవగాహన మరింత పెరుగుతుంది. రైతుల శ్రమ వ్యవసాయం ప్రాధాన్యతను విద్యార్థులు తెలుసుకోవడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు పొలంబడి రైతులతో ముఖాముఖి కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యవసాయంపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందడంతో పాటు రైతు శ్రమకు గౌరవం, ఆహారం విలువ, ప్రకృతి పట్ల బాధ్యత వంటి విలువలను నేర్చుకున్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

▸▸పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి..

భూపాలపల్లి, నేటిధాత్రి: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్వరణ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ 10,500 కోట్లకు పైగా పెండింగ్లో బకాయిలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలి అన్నారు ఈ యొక్క బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల ఫీజు రియంబర్స్మెంట్ పైన చదువుకునే విద్యార్థులకు అనేకమైన ఆటంకాలు ఎదురవుతున్నాయని అన్నారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించి పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు బుక్స్ మరియు యూనిఫామ్స్ రానటువంటి పరిస్థితి ఉందన్నారు తక్షణమే పూర్తిస్థాయిలో




బుక్స్ మరియు యూనిఫామ్స్ అందించాలి అన్నారు అదేవిధంగా ఈనెల 3 నుంచి 6 వరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రతి విద్యా సంస్థలను ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర ఆరు రోజులు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఈ యొక్క సందర్శనలో భాగంగా మహదేవపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల దాంతోపాటు డిగ్రీ కళాశాలకు పోస్టు మెట్రిక్ హాస్టల్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు దాంతోపాటు ఏదైతే కాటారం మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు బీసీ కళాశాలలకు సొంత భవనాలు వెంటనే నిర్మించాలని అన్నారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కేజీబీవీ హాస్టల్స్ లో కొన్ని చోట్ల ఫర్నిచర్ మరియు పూర్తిస్థాయిలో కనీసం మౌలిక సదుపాయాలు విద్యార్థులకు లేవు అని అన్నారు నాతో పాటు యాత్రలో భాగంగా కాటారం మండలంలోని దామరకుంట గురుకులం గర్ల్స్ హాస్టల్లో ఇంటర్మీడియట్ గత ఉండి అన్నారు కానీ ఈ సంవత్సరం రూమ్స్ లేవు అనే పేరుతో ఇంటర్మీడియట్ విద్యను తీసివేయడం చాలా దుర్మార్గమని అన్నారు తక్షణమే దామరకుంట గురుకులం గర్ల్స్ హాస్టల్ లో ఇంటర్మీడియట్ ప్రారంభించాలని డిమాండ్ అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే ఐటీ మంత్రి అయినటువంటి శ్రీధర్ బాబు కనీసం ఈ ప్రాంతంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారని వారిపై మండిపడ్డారు తక్షణమే ఈ యొక్క సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు సమీర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# భౌరంపేట్ శ్రీ దుర్గాదేవి ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

▸▸అధ్యక్షుడిగా వెంకట్రామ్ ఆనంద్ రెడ్డి ఎన్నిక.

కుత్బుల్లాపూర్, నేటిధాత్రి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ శ్రీ దుర్గాదేవి ఆలయ నూతన కమిటీని గ్రామ నాయకులు, పెద్దలు మరియు భక్తుల సమక్షంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా వెంకట్రామ్ ఆనంద్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లుగా V. సుభాష్



రెడ్డి, K. సందీప్ చారి, జనరల్ సెక్రటరీగా దుబ్బ విష్ణు, ట్రెజరర్గా E. లక్ష్మీకాంత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా K. నవీన్ చారి ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా E. కృష్ణ రెడ్డి, E. జాంగా రెడ్డి, G. బుచ్చిరెడ్డి, N. హన్మంత్ రెడ్డి, చింత వెంకటేష్, నామాల రాము, D. మహేష్, CH. శ్రీకాంత్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ఎటువంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా నూతన కమిటీ సభ్యులంతా ఐక్యంగా పనిచేస్తూ, భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయ డైరీ పునరుద్ధరణకు త్వరలో చర్యలు

▸▸పాడి రైతులకు అండగా నిలిచి, పాల ఉత్పత్తిని పెంచాలి: కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్.

▸▸రోజుకు 15 వేల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా కార్యాచరణ.

హనుమకొండ, నేటిధాత్రి: విజయ డైరీ పునరుద్ధరణకు త్వరలోనే చర్యలు చేపడతామని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. రైతులు పశుపోషణపై దృష్టి సారించడం ద్వారా వ్యవసాయంతో పాటు నిరంతర ఆదాయాన్ని పొందవచ్చని, రైతులు తమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన పశువులను స్వయంగా ఎంపిక చేసుకోవడం ద్వారా పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ విజయ డైరీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాల సేకరణ కేంద్రం, పాల శీతలీకరణ కేంద్రం, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, పాలు పరీక్షించే ప్రయోగశాలను పరిశీలించి, అక్కడి కార్యకలాపాలు, పాల సేకరణ, నాణ్యతా ప్రమాణాలు, పాల ఉత్పత్తుల తయారీ తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పాడి రైతుల సంక్షేమ సంఘం సభ్యులు, రైతులు, బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పశువులను పోషించడం ద్వారా నిరంతర ఆదాయం పొందడంతో పాటు ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన పాలను అందించడంలో భాగస్వాములు కావచ్చని అన్నారు. విజయ డైరీతో పశు సంవర్ధక శాఖను అనుసంధానం చేసి, పాడి రైతులకు ఆధునిక పశుపోషణ పద్ధతులు, పశువుల ఎంపిక, పశువైద్య సేవలు, పాల ఉత్పత్తి పెంపు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని



సూచించారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులతో త్వరలోనే సమన్వయ సమావేశం నిర్వహించి కార్యాచరణ రూపొందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మరింత నాణ్యమైన, స్వచ్ఛమైన పాలను అందించే దిశగా విజయ డైరీ కృషి చేయాలని సూచించారు. ఎలాంటి రసాయనాలు కలపకుండా స్వచ్ఛమైన పాలను అందించేందుకు విజయ డైరీ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. విజయ డైరీకి పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు పాలతోపాటు నెయ్యి, పన్నీరు తదితర ఇతర పాల ఉత్పత్తులను విస్తృతంగా తయారు చేసేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యంత్రాలు, మౌలిక వసతులను సమకూర్చేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ ధనరాజ్ మాట్లాడుతూ, ప్రస్తుతం రోజుకు సుమారు 6 వేల లీటర్ల పాలను ప్రాసెసింగ్ చేస్తున్నామని తెలిపారు. 26 సొసైటీల ద్వారా పాలను సేకరించి, పాలతోపాటు ఇతర పాల ఉత్పత్తులను విజయ డైరీ ద్వారా తయారు చేసి, డిస్ట్రిబ్యూటర్ల ద్వారా మార్కెట్‌లో విక్రయిస్తున్నామని వివరించారు. గతంలో విజయ డైరీ ద్వారా నెయ్యి, పన్నీరు తదితర పాల ఉత్పత్తులను విస్తృతంగా తయారు చేసి అందించేవారమని, పాల సేకరణ తగ్గిపోవడంతో ఉత్పత్తి సామర్థ్యం కూడా గణనీయంగా తగ్గిందని తెలిపారు. రైతులు పశుపోషణపై మరింత దృష్టి సారించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విజయ డైరీ ద్వారా రోజుకు 15 వేల లీటర్ల పాల సేకరణ లక్ష్యాన్ని చేరుకునేలా రైతులను పాడి పరిశ్రమ వైపు ప్రోత్సహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామని డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కాకతీయ విజయ డైరీ సొసైటీ చైర్మన్ ఎరుపు దేవేందర్, కమిటీ సభ్యులు సమ్మయ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ చైతన్య, యూనియన్ బ్యాంక్ మేనేజర్ సత్యసాయి, పాడి రైతులు, డిస్ట్రిబ్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్లు అందిస్తాం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

▸▸నూతన రేషన్ కార్డులు, నూతన పెన్షన్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి విలేకరుల సమావేశం...

▸▸వితంతువులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా, డయాలసిస్, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులు, తలసేమియా బాధితులకు నూతన పెన్షన్లు....

▸▸ప్రస్తుతం జిల్లాలో 2,18,002 మంది లబ్ధిదారులకు ప్రతి నెల సుమారు రూ.47 కోట్ల పెన్షన్ల పంపిణీ...

▸▸గీత, చేనేత కార్మికులకు 50 ఏళ్ల నుంచే పెన్షన్.. దివ్యాంగులకు 51 శాతం వైకల్యం నిబంధన...

▸▸నూతన పెన్షన్ల కోసం ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి....



జగిత్యాల, నేటిధాత్రి: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నూతన రేషన్ కార్డులు, నూతన పెన్షన్ల పంపిణీ పై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా నూతన పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, తలసేమియా బాధితులు తదితర అర్హులైన వర్గాలకు నూతన పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరూ ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీల్లో బిల్ కలెక్టర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నూతన పెన్షన్ అందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో 2,18,002 మంది లబ్ధిదారులకు ప్రతి నెల సుమారు రూ.47 కోట్ల మేర పెన్షన్లు ప్రభుత్వం అందిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం అందుతున్న పెన్షన్లకు అదనంగా నూతన పెన్షన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అర్హులైన వారందరికీ సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గీత కార్మికులు, చేనేత కార్మికులకు 50 సంవత్సరాల వయస్సు నుంచే పెన్షన్ పొందే అవకాశం కల్పిస్తున్నామని, దివ్యాంగులకు 51 శాతం వైకల్యం నిబంధన ప్రకారం పెన్షన్ అందిస్తామని మంత్రి తెలిపారు. నూతన పెన్షన్లతో ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడుతున్నప్పటికీ ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. నూతన పెన్షన్లకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి సీతక్కకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో పర్యటించిన సమయంలో కొత్త పెన్షన్ల కోసం అనేక మంది ప్రజలు తమకు విజ్ఞప్తులు చేశారని, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.



▸▸ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు...తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

▸▸ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య....రాష్ట్రంలోని యువతకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగిందని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఒకే చోట నాణ్యమైన విద్యను అభ్యసించేలా సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.




▸▸గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు పెండింగ్ బిల్లుల చెల్లింపులు...గురుకులాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న సుమారు రూ.1,000 కోట్ల బిల్లులను ప్రభుత్వం క్లియర్ చేసిందని మంత్రి తెలిపారు. సంక్షేమ హాస్టళ్లకు సంబంధించిన బిల్లులను ప్రతి నెలా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

▸▸సాగునీటికి కొరత లేకుండా చర్యలు...సాగునీటి అంశంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల సమీక్ష నిర్వహించారని మంత్రి తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు సాగునీరు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రంలో సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో వెలుమ కార్పొరేషన్ చైర్పర్సన్ జువ్వాడ నరసింహారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్, డి ఆర్ డి ఓ రఘువరన్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాశ.. భయమే సైబర్ నేరగాళ్లకు ఆయుధాలు!

▸▸వ్యక్తిగత సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత: డీసీపీ ఏ. భాస్కర్

మంచిర్యాల, నేటిధాత్రి: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సైబర్ భద్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ అన్నారు. అత్యాశ,భయం అనే రెండు అంశాలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షా కా తిరంగా -- సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ వైపు" కార్యక్రమంలో భాగంగా చెన్నూర్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్,సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ ఏ. భాస్కర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి మొబైల్ ఫోన్‌లో ఫోన్ నంబర్లు, ఆధార్ వివరాలు,బ్యాంకింగ్ సమాచారం,ఉద్యోగ సంబంధిత సమాచారం,వ్యక్తిగత ఫోటోలు తదితర కీలక సమాచారం ఉంటుందని తెలిపారు. ఈ సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కితే దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

▸▸భయపెట్టి.. ఆశచూపి మోసం...పోలీసుల పేరుతో అరెస్ట్ చేస్తామని బెదిరించడం, తమ పిల్లలు నేరంలో చిక్కుకున్నారని చెప్పి భయపెట్టడం వంటి పద్ధతులతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని డీసీపీ తెలిపారు. అలాగే లాటరీలు,భారీ లాభాలు, తక్కువ పెట్టుబడితో అధిక రాబడి పేరుతో ప్రజలకు ఆశచూపి మోసం చేస్తున్నారని చెప్పారు. రూ.1,000 పెట్టుబడితో నెలలో రూ.3,000 లాభం వంటి అసాధారణ ఆఫర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు,ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వడం ద్వారా సైబర్ నేరగాళ్లకు అవకాశం కల్పించినట్లవుతుందని హెచ్చరించారు. సైబర్ భద్రత విషయంలో ముందస్తు జాగ్రత్తలే అత్యంత కీలకమని పేర్కొన్నారు.

▸▸మోసపోతే వెంటనే 1930కు ఫోన్...సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని డీసీపీ సూచించారు. త్వరగా సమాచారం అందిస్తే నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే 1930కు ఫోన్ చేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సాంకేతికతను వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్,సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ పాఠశాలలో 'హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం



నర్సంపేట, నేటిధాత్రి: బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన నర్సంపేట లోనీ బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ పాఠశాలలో హర్ ఘర్ తీరంగా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అందరిలో దేశభక్తి జాతీయ జెండాపై గౌరవాన్ని పెంపొందించేందుకే భారత ప్రభుత్వం హర్ ఘర్ తీరంగా ను నిర్వహిస్తుందని,ప్రతి ఒక్కరూ దేశం పట్ల భక్తిశ్రద్ధలతో గౌరవంతో ఉండాలని తెలిపారు. నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగర వేయాలన్నారు. చిన్నతనం నుండి దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించేలా విద్యార్థులందరూ జెండాలతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి గౌడ్, ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీ 2 క్వార్టర్స్ సమస్యలపై వినతిపత్రం అందచేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి మున్సిపాలిటీలోని సింగరేణి టీ 2 క్వార్టర్స్ (వార్డులు 7, 26)లో నివసిస్తున్న కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న అత్యవసర మౌలిక వసతులు, భద్రతా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్లోని సింగరేణి భవన్ లో సింగరేణి డైరెక్టర్ పిఏడబ్ల్యు కి



వినతిపత్రం అందించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా ఈ సందర్భంగా టీ2 క్వార్టర్స్‌లో ప్రధానంగా నెలకొన్న నీటి సమస్య, మెట్ల నిర్మాణం, యుజిడి వ్యవస్థ, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, ప్రహరీ గోడ నిర్మాణం వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి క్వార్టర్‌కు 1000 లీటర్ల సామర్థ్యం గల సింటెక్స్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని, మొదటి మూడు లైన్లకు వెళ్లేందుకు పటిష్టమైన మెట్లు నిర్మించాలని కోరారు. అదేవిధంగా దెబ్బతిన్న యుజిడి వ్యవస్థను పునరుద్ధరించి పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. క్వార్టర్స్ అటవీ ప్రాంతానికి సమీపంలో ఉండటంతో దొంగతనాలు, వన్యప్రాణుల సంచారం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని, నివాసితుల భద్రత కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే అటవీ శాఖ అనుమతులను త్వరగా పూర్తి చేసి నిలిచిపోయిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాగర్ రెడ్డి, భూపాలపల్లి టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ బడితెల సమయ్య, జాయింట్ సెక్రెటరీ రత్నం అవినాష్, బ్రాంచ్ సెక్రెటరీ భాసనపల్లి కుమారస్వామి, చెల్పూర్ గ్రామపంచాయతీ 10వ వార్డు మెంబర్, సెంట్రల్ కమిటీ మెంబర్ కొండి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమం పట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన సింగరేణి డైరెక్టర్ పిఏడబ్ల్యు కు గండ్ర వెంకట రమణా రెడ్డి టీబీజీకేఎస్ బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా డబ్బేటఅనిల్.

చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన దబ్బేట అనిల్ ను నియమించినట్లు టి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గురువారం రోజున జారీ చేసిన ఉత్తర్వులు ద్వారా తెలిపారు, నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దబ్బేట అనిల్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ ఆదేశాలతో ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధి కోసం పని చేశానని అలాగే గత ఐదు సంవత్సరాలుగా చిట్యాల మండల కేంద్రం ఎంపీటీసీగా ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకుఅందేలా చూస్తున్నానని,పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన నన్ను గుర్తించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ రావుకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్ కు, జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు, నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవికి ఒక బాధ్యతగా గుర్తించి రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తాననిఅన్నారు,



# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఉద్యమం

యూఎస్‌పీఎస్ స్టీరింగ్ కమిటీ...

నర్సంపేట, నేటిధాత్రి: ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీఎస్) ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాన్ని చేపడతామని యూఎస్‌పీఎస్ స్టీరింగ్ కమిటీ నాయకులు తెలిపారు. ఉద్యమంలో భాగంగా గురువారం భోజన విరామ సమయంలో నర్సంపేట తహసీల్దార్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ నాయకులు మాట్లాడుతూ..

పీఆర్‌సీ నివేదికను వెంటనే తెప్పించి అమలు చేయాలని, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న ఆరు విడతల డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని, పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీ చేసిన జీవో 25ను రద్దు చేసి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు.



మండల, జిల్లా, డివిజన్ స్థాయిల్లో శాశ్వత అధికారులు లేకపోవడంతో పాఠశాలల పర్యవేక్షణ వ్యవస్థ కుంటుపడుతోందని అన్నారు. ఈహెచ్‌సీటీని అమలు చేసి ప్రతి ఉపాధ్యాయుడు ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. 317 జీవో బాధితులకు బదిలీలు చేపట్టాలని, ప్రతి సంవత్సరం పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఎన్‌జీవోలు, స్వచ్ఛంద సంస్థల జోక్యాన్ని విరమించుకోవాలని, ఉపాధ్యాయుల శిక్షణ పేరుతో వారిని తరగతి గదులకు దూరం చేయరాదని అన్నారు. వేసవి సెలవుల్లోనే అన్ని రకాల శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయాలని, బోధనేతర పనులకు ఉపాధ్యాయులను వినియోగించరాదని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పీఎస్ స్టీరింగ్ కమిటీ నాయకులు ఈదుల వీరస్వామి, ఎస్.కె. సర్దార్, కే. రమేష్, కునమల్ల కొమ్మలు, అర్జున్ సాగర్, బుచ్చి రాములు, నందగోపాల్, వెంకటేశ్వర్లు, జెట్టి రవి, గణపతి, చంద్రశేఖర్, బోగోజు వెంకటేశ్వర్లు, వీరేందర్, శోభన్ కుమార్, మర్ద వెంకటేశ్వర్లు, పి. కుమారస్వామి, ఎస్. రమేష్ రాజు, మహబూబ్ అలీ, కప్పల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య...**



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, తరగతి గదులు, భోజనశాల, వంటశాల, త్రాగునీటి వసతి, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల స్థాయికి అనుగుణంగా, వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని, విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంపొందించే విధంగా బోధనా పద్ధతులను అవలంబించాలని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం సకాలంలో అందించాలని, విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో శుభ్రత, నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పాఠశాల పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పారిశుద్ధ్య చర్యలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి



కేటాయించిన పాఠశాల నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పాఠశాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సైకిళ్లు, కుట్టుమిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు మదాసి రమాదేవి బాల్య మిత్రురాలు ఎం.టి. రాజేశ్వరి సహకారంతో సుమారు 1 లక్ష 80 వేల రూపాయల విలువ గల సైకిళ్లు, కుట్టుమిషన్ విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. బాలికల విద్యాభ్యాసానికి ఇటువంటి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నెన్నెల మండలం నందులపల్లి గ్రామపంచాయతీనిహోహొసందర్శించి గ్రామంలోని పారిశుధ్య నిర్వహణ, ఇటీవల కురిసిన వర్షాలతో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించారు. గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన, గ్రామసభ అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా డి.సి.ఈ.బి. కార్యదర్శి పి.మహేశ్వరరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట డిపోకు హనుమంతు ముదిరాజ్ రాక



**నర్సంపేట, నేటిధాత్రి:** సుదీర్ఘకాలం పాటు ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం అలుపెరుగని పోరాటం చేసిన "ఆర్టీసీ ప్రభుత్వ విలీన యుద్ధనౌక" తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి హనుమంతు ముదిరాజ్ రాబోయే ఆర్టీసీ యూనియన్ ఎన్నికల దృష్ట్యా రేపు శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు వస్తున్నట్లు టీజేఎంయూ నర్సంపేట డిపో కమిటీ బాధ్యులు గొలనకొండ వేణు, నాగిరెడ్డి ప్రవీణ్, సోమ మాధవ్ గురువారం మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు. హనుమంతు ముదిరాజ్ డిపోను సందర్శించి కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు, సూపర్వైజర్లు, వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులను కలిసి రాబోయే ఎన్నికల గురించి వివరిస్తారు. అదే విధంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటారు. అనంతరం యూనియన్ ఆర్గనైజేషన్ - భవిష్యత్ కార్యాచరణ, రీ-ఆర్గనైజేషన్ నూతన డిపో కమిటీ ఎన్నికలు నిర్వహిస్తారు. హనుమంతు ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు డీవీకే. రావు, రాష్ట్ర కమిటీతో రేపు ఉదయం హైదరాబాద్ నుండి బయలుదేరి యాదగిరిగుట్ట, జనగాం, వరంగల్-1, వరంగల్-2 డిపోలను సందర్శించి మధ్యాహ్నం 1 గంటకు నర్సంపేట డిపోకు ప్రత్యేకంగా చేరుకుంటారని వారు తెలిపారు. కావున టీజేఎంయూ సభ్యులతో పాటు, ప్రభుత్వ విలీనం కోరుకునే వారందరూ కూడా తప్పనిసరిగా అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఎన్నికల పర్యటనను విజయవంతం చేయవలసిందిగా వేణు, ప్రవీణ్, మాధవ్ కోరారు.

# రూ.2.25 కోట్లతో తహసీల్దార్ కార్యాలయం!



**కన్నెపల్లిలో స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి...**

**బెల్లంపల్లి, నేటిధాత్రి:** కన్నెపల్లి మండల కేంద్రంలో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ రామచందర్, మాజీ ఎంపీపీ సృజన నర్సింగరావు, ఏసీపీ కిరణ్‌కుమార్, సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. నూతన కార్యాలయ భవన నిర్మాణానికి అనువైన స్థలం, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. మెరుగైన రెవెన్యూ సేవలే లక్ష్యం ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో కూడిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. భవన నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలవల మోడల్ స్కూల్లో ఘనంగా మాక్ పోలింగ్

**ఓటు హక్కు వినియోగించుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి...**



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలంలోని కల్వల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల మాక్ పోలింగ్ ఎంతో ఘనంగా కళాశాల ప్రిన్సిపాల్ పరిమిసి నవీన్ ఆధ్వర్యంలో పోలింగ్ నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి పాల్గొని తన ఓటు హక్కును వినియోగించుకొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఓటు అనేది సీక్రెట్ మా రాజకీయ నాయకులకు ఎన్నికలు ఎలా ఉంటాయో ఈరోజు గమనించి ఉంటారు మీకు మీ విద్యార్థి దశలో ఓటు విలువ తెలిసి ఉంటుంది ఓటు ఇలా వేయాలి అనేది మీకు మంచి నాయకున్ని ఎన్నుకుంటే స్కూల్లో ఉన్న సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని ముక్తకంఠంగా తెలియజేశారు ఈ అనంతరం గంట సంజీవరెడ్డి హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో హెడ్ బాయ్, వినయ్, హెడ్ గర్ల్ ఉషశ్రీ, అత్యధిక మెజార్టీతో గెలుపొందారు స్థానికులు సర్పంచ్ సుజాత రామచంద్ర, ఉపసర్పంచి రవి, వార్డ్ మెంబర్స్ పిచ్చయ్య, గండి శ్రీదేవి శ్రీనివాస్, ఉపాధ్యాయులు యాకయ్య, శ్వేత ,విజయ కుమారి, పూర్ణ, వీరబాబు, రమేష్, సోమయ్య, నరసయ్య ,ఫిలిప్ ,చంద్రశేఖర్ ,చంద్రమోహన్ ,ఫిజికల్ డైరెక్టర్ లలిత ,హెల్త్ కేర్ ప్రవళిక , అరుణ భాయ్ కంప్యూటర్ ఆపరేటర్ రమ్య, వేద ప్రకాష్, కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్ మంజూరు చేయాలి

**ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శక రవి డిమాండ్..**



**గుండాల, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 50 వేల ఆసరా పింఛన్ మంజూరు చేస్తామని ప్రకటించడం పట్ల ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా కమిటీ స్పందించింది. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శక రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల హామీలల్లో ఆసరా పింఛన్ కెసిఆర్ ప్రభుత్వం రెండు వేల రూపాయలు ఇస్తుందని మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు వేల రూపాయలకు బదులు నాలుగు వేలు ఇస్తామని ప్రకటించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చలేకపోయారని వెంటనే ఆసరా పింఛన్ వృద్ధులకు నాలుగు వేల రూపాయలు, వికలాంగులకు ఆరు వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆసరా పింఛన్లు రెండు లక్షల 50 వేలు ఇస్తామని డెడ్ లైన్ పెట్టి చేటలో నూకలు పోసి పిచ్చుకలకు పంచాయతీ పెట్టే విధంగా కాకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్స్ ఇవ్వాలని కోరారు.

# పటాన్‌చెరు జర్నలిస్టుల ఐక్యతకు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు

**త్వరలో పటాన్‌చెరులో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహిద్దాం: కే. విరహత్ అలీ**

**విరాహత్ అలిని మర్యాదపూర్వకంగా కలిసిన పటాన్చెరు నూతన కార్యవర్గం**



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** టీయూడబ్ల్యూజే-ఐజేయూ పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కే. విరహత్ అలీని గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని యూనియన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన, పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు పత్తి నరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.


ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కే. విరహత్ అలీ మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన జర్నలిస్టుల సమావేశం కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమై రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ప్రశంసించారు. సంఘం పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా కార్యవర్గం పనిచేసిందని కొనియాడారు. టీయూడబ్ల్యూజే-ఐజేయూ సంఘానికి 75 ఏళ్ల ఘన చరిత్ర ఉందని పేర్కొన్న ఆయన, క్రమశిక్షణకు మారుపేరైన ఈ సంఘంలో ప్రతి జర్నలిస్టు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పదవి అనేది అధికారం కాదని, అది ఒక బాధ్యత మాత్రమేనని అన్నారు. అహంకారానికి దూరంగా ఉండి సేవాభావంతో పనిచేసినప్పుడే పదవికి గౌరవం లభిస్తుందని తెలిపారు. త్వరలో రాష్ట్రస్థాయి సమావేశాన్ని పటాన్‌చెరులో భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందుకు స్థానిక కార్యవర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పటాన్‌చెరుకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ ప్రాంతం ప్రత్యేక అనుభూతి కలిగి ఉందని, ఆ ప్రాముఖ్యతను మరింత పెంచేలా నూతన కార్యవర్గం పనిచేయాలని సూచించారు. సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. యూనియన్ కోసం నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తను నాయకత్వం గుర్తిస్తుందని, వారి సేవలను ఎల్లప్పుడూ గౌరవిస్తుందని విరహత్ అలీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్, రాష్ట్ర కమిటీ నాయకులు అబ్దుల్ బాసిత్, జిల్లా ఉపాధ్యక్షుడు పర్చ శ్రీనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు శివకుమార్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు శేఖర్, పురుషోత్తం, శ్రీనివాస్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక గోరింటాకు



**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో మహిళల జీవన విధానంతో మమేకమైన గోరింటాకు మన సాంస్కృతిక వారసత్వానికి ప్రత్యేక ప్రతీక అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), నర్సంపేట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అన్నారు. కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ప్రకృతి, పండుగలు, కుటుంబ బంధాలతో ముడిపడి ఉందన్నారు. గోరింటాకు వంటి సంప్రదాయాల వెనుక ఉన్న సాంస్కృతిక, సామాజిక, శాస్త్రీయ అంశాలను విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన సంస్కృతిని గౌరవిస్తూ భావితరాలకు అందించడం యువత బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణలో బతుకమ్మ, బోనాలు, ఆషాఢ మాసం, వివాహాలు, పేరంటాలు, పండుగలు, ఇతర శుభకార్యాల సందర్భాల్లో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయమని వివరించారు. పల్లె జీవన విధానంలో ఇంటి ఆవరణలో గోరింటాకు మొక్కలను పెంచి, ఆకులను కోసి రుబ్బి సహజంగా చేతులకు పెట్టుకునే ఆచారం ఉండేదన్నారు. గోరింటాకు మహిళల అలంకరణకు మాత్రమే కాకుండా ఆనందం, శుభం, ఆత్మీయత, కుటుంబ బంధాలు, మహిళల సామూహిక వేడుకలకు చిహ్నంగా తెలంగాణ సంస్కృతిలో నిలిచిందన్నారు. మహిళా సాధికారత విభాగం అధ్యక్షురాలు ఎస్. రజిత మాట్లాడుతూ తెలంగాణలో గోరింటాకు మహిళల సాంస్కృతిక జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఆధునిక జీవనశైలిలో కనుమరుగవుతున్న ఇటువంటి సంప్రదాయాలను యువతరానికి పరిచయం చేసి, భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, మహిళా సాధికారత విభాగం సభ్యురాలు డాక్టర్ డి. సంధ్య మాట్లాడుతూ గోరింటాకు వెనుక శాస్త్రీయ అంశాలు కూడా ఉన్నాయని వివరించారు. గోరింటాకు మొక్కను శాస్త్రీయంగా లాసోనియా ఇనెర్మిస్ అని పిలుస్తారని, దాని ఆకుల్లో సహజంగా ఉండే 'లాసోన్' అనే వర్ణద్రవ్యం చర్మంలోని కెరాటిన్‌తో బంధం ఏర్పరచుకోవడం వల్ల చేతులు, కాళ్లపై సహజమైన ఎరుపు-గోధుమ రంగు ఏర్పడుతుందని తెలిపారు. సహజ గోరింటాకు రంగు కొన్ని రోజుల పాటు ఉండి క్రమంగా తగ్గిపోతుందని చెప్పారు. గోరింటాకు మొక్కలోని కొన్ని పదార్థాలకు యాంటీమైక్రోబియల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉండే అవకాశం ఉందని విద్యార్థులకు వివరించారు. సహజ గోరింటాకును ఉపయోగించడం మంచిదని, రసాయనాలు కలిపిన, ముఖ్యంగా 'బ్లాక్ హెన్నా' వంటి ఉత్పత్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సంప్రదాయాలను తెలుసుకోవడం, వాటి వెనుక ఉన్న శాస్త్రీయ అంశాలను అర్థం చేసుకోవడం యువత బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం సభ్యురాలు డాక్టర్ బి. గాయత్రి, ఏవో అనిత, మహిళా అధ్యాపకులు మాధవి, గ్లోరీతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, మహిళా సాధికారత, సంప్రదాయం, సృజనాత్మకత, శాస్త్రీయ అవగాహనల సమ్మేళనంగా గోరింటాకు సంబరాలను నిర్వహించారు.

# కత్తి వెంకటస్వామి గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేత ఎర్రబెల్లి



**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణ ఉద్యమ సహచరుడు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి గౌడ్ సతీమణి కత్తి భవాని మృతి విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కత్తి భవాని మృతి పట్ల ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను కలిసి వారి బాధను పంచుకున్నారు. కత్తి వెంకటస్వామి గౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యార్థి దశ నుంచి కత్తి వెంకటస్వామి గౌడ్‌తో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మదన్ మోహన్ రావు గుర్తుచేసుకున్నారు.

# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి నాగ సాగర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భోజనం, వసతులు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అధికారి నాగసాగర్ తెలిపారు. గురువారం మేడిపల్లి, మహదేవ్‌పూర్, కాళేశ్వరం ఆశ్రమ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, వసతులు, పాఠశాలల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలికల పాఠశాలల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, భోజనం, వసతులు, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మహదేవ్‌పూర్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన డీటీడీఓ, భోజన నాణ్యత, అమలు చేస్తున్న కామన్ మెనూపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. మూడు పాఠశాలల్లో కామన్ మెనూ సక్రమంగా అమలు అవుతున్నట్లు, ఉపాధ్యాయులు రూపొందించిన లెసన్ ప్లాన్స్ సంతృప్తికరంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల మధ్య సమన్వయం బాగుందని, పాఠశాలల్లో సానుకూల వాతావరణం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన సందర్భంగా వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని, విద్యార్థులందరూ సంతోషంగా ఉన్నట్లు గుర్తించినట్లు డీటీడీఓ నాగసాగర్ తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# త్రిశూల శివలింగం ప్రతిష్టాపనకు శంకుస్థాపన



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ ధర్మశాస్త్ర ఆలయంలో త్రిశూల శివలింగ ప్రతిష్టాపన చేయుటకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివలింగ ప్రతిష్టాపన లో భాగంగా స్వామివారి వాహనము నందీశ్వరుని శిలా విగ్రహం నకు దాతగా జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి ,లక్ష్మి దంపతులు 33,300 ఆలయ కమిటీ బాధ్యులకు ఇవ్వనైనది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట.సంజీవరెడ్డి , ఆర్టిఏ మెం బర్ రావుల మురళి ఆలయ కమిటీ బాధ్యులు పోలేపల్లి యాకుబ్ రెడ్డి, ఓలం చంద్రుడు, బోగోజు నాగేశ్వరా చారి, కూరెల్లి సతీష్, ఏల్లగౌడ్, రుద్ర శ్రీకాంత్, కోయగురు యాకుబ్ రెడ్డి, కొత్తపెల్లి శేఖర్, శ్రీరామ్ కిరణ్, శ్రీరామ్ చంద్రన్ తంగళ్ళపల్లి భాస్కర్ , బండారు విజేందర్, రుద్ర సురేందర్,పాల్గొన్నారు.

# మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి....**



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** ముత్తంగి డివిజన్, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని సరిహద్దు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న మొరిగినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం ఇస్నాపూర్ మున్సిపల్, ముత్తంగి డివిజన్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముత్తంగి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల నుండి వచ్చే మురుగు నీటిని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని యుజిడిల ద్వారా తరలించాల్సి వస్తోందని తెలిపారు. యుజిడిల పైపు సామర్థ్యం తక్కువ ఉండడం మూలంగా నిరంతరం సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు శాఖల అధికారులు సమన్వయంతో జనాభాకు అనుగుణంగా నూతన అంతర్గత మురుగు నీటి కాలువల పైపులైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి అతి త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు, డిఈలు కృష్ణవేణి, నరసింహ రావు, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, కౌన్సిలర్లు ఆంజనేయులు, వెంకటేష్, మేరాజ్ ఖాన్, నిజాముద్దీన్ బాబా, అబిద్, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.


# తెల్లాపూర్‌లో రూ.48 కోట్లతో ఆధునిక ప్రభుత్వ పాఠశాల

**ఆగస్టు 17న భూమిపూజ.. ఎకరా స్థలంలో కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధన..**

**పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య ఉచితంగా అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి....**



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా తెల్లాపూర్‌లో రూ. 48 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ (CURE) పరిధిలోని తెల్లాపూర్‌లో ఎకరా విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో విద్యాబోధన అందించనున్నట్లు వెల్లడించారు. గురువారం వివిధ శాఖల అధికారులతో కలిసి పాఠశాల నిర్మించనున్న తెల్లాపూర్‌లోని సర్వే నంబర్ 323, గద్దర్ విగ్రహం వెనుక ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన స్థల పరిస్థితులు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, నిర్మాణ ప్రణాళిక తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ విద్య అందించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి సమానమైన, నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని అన్నారు. ఒకే ప్రాంగణంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అందించడం ద్వారా విద్యార్థులకు నిరంతర విద్యా వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థుల సమగ్ర వికాసానికి అవసరమైన అన్ని సౌకర్యాలను పాఠశాలలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. విశాలమైన ఆటస్థలాలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, అత్యాధునిక సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సమృద్ధిగా పుస్తకాలతో లైబ్రరీలు, ఇతర ఆధునిక విద్యా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత వంటి అంశాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయనున్నట్లు చెప్పారు. పెరుగుతున్న జనాభా, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తెల్లాపూర్ ప్రాంతంలో ఆధునిక ప్రభుత్వ పాఠశాల అవసరం ఉందని, ఈ పాఠశాల అందుబాటులోకి వస్తే పరిసర ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వందలాది మంది విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఆగస్టు 17న నూతన ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెల్లడించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సూచించారు.



తెల్లాపూర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈ పాఠశాల భవిష్యత్ తరాలకు విద్యా కేంద్రంగా నిలవడంతో పాటు, ప్రభుత్వ విద్యా రంగంలో నూతన ప్రమాణాలకు నాంది పలుకుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కివి పండును తప్పనిసరిగా తినాల్సిందే..!

వర్షాకాలం అనేక రకాల రోగాలకు కారణమవుతుంది. ఈ సీజన్‌లో జాగ్రత్తగా లేకపోతే అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. దగ్గు, జలుబు, జ్వరం ఈ సీజన్‌లో కామన్‌గా వస్తూనే ఉంటాయి. ఇక దోమలు కుట్టడం వల్ల చికెన్ గున్యా, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయి. అలాగే కలుషిత ఆహారం తిన్నా, నీళ్లు తాగినా టైఫాయిడ్ వస్తుంది. సాధారణంగా చిన్నారులు లేదా పెద్దలు ఎవరికైనా సరే వర్షాకాలంలోనే ఎక్కువగా రోగాలు వస్తుంటాయి. అయితే ఈ సీజన్‌లో రోగాల నుంచి రక్షణ పొందేందుకు గాను అన్ని రకాల జాగ్రత్తలను పాటించాలి. ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. శుభ్రమైన ఆహారాన్నే తినాలి. తినే ముందు కచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలి. అలాగే దోమలు వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలి. ఇక ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే కివీ వంటి పండ్లను తినాలి. దీని వల్ల అనేక లాభాలు కలుగుతాయి.



**సీజనల్ వ్యాధులకు చెక్..**

వర్షాకాలంలో మనకు దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు వస్తుంటాయి. ఇవి రాకుండా ఉండాలన్నా, వచ్చిన రోగాలు త్వరగా తగ్గాలన్నా మనకు రోగ నిరోధఖ శక్తి ఎక్కువగా ఉండాలి. కివీ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్ల కన్నా కివి పండ్లలోనే విటమిన్ సి మనకు అధికంగా లభిస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. రోజూ కివీ పండ్లను తినడం వల్ల శ్వాసకోశ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. ఇక వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి, కడుపు ఉబ్బరం, ఫుడ్ పాయిజనింగ్ ఇబ్బందులకు గురి చేస్తాయి. ఇలాంటి సమస్యలు ఉన్నవారు కివి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది. కివి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగుల్లో ఆహారం లేదా మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**డెంగీ నుంచి త్వరగా రికవరీ..**

డెంగీ జ్వరం వచ్చిన వారు కివి పండ్లను తింటుంటే త్వరగా కోలుకుంటారు. డెంగీ వల్ల రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య పడిపోతుందన్న విషయం తెలిసిందే. అయితే కివి పండ్లను తింటుంటే తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ప్లేట్‌లెట్స్ తయారు అయ్యేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఐరన్ వల్ల రక్తం తయారవడం మాత్రమే కాదు, ప్లేట్‌లెట్ల ఉత్పత్తి సైతం పెరుగుతుంది. కివి పండ్లలో ఉండే ఫోలేట్ ఎర్ర రక్త కణాల తయారీకి దోహదం చేస్తుంది. దీంతో ప్లేట్‌లెట్లు వృద్ధి చెందుతాయి. డెంగీ నుంచి త్వరగా కోలుకుంటారు. కివి పండ్లను యాంటీ ఆక్సిడెంట్లకు నిలయంగా చెప్పవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కణాలను రక్షిస్తాయి. ముఖ్యంగా ఈ పండ్లలో ఉండే పాలిఫినాల్స్ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. అలాగే వర్షాకాలం సీజనల్‌గా వచ్చే వ్యాధులు తగ్గిపోతాయి.

**చర్మ సంరక్షణకు..**

వర్షాకాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉంటుంది. దీని వల్ల అనేక రకాల చర్మ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా ఫంగస్, వైరస్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కానీ కివి పండ్లను తింటే విటమిన్ సి లభిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు సైతం తొలగిపోతాయి. కివి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. శరీరం ఇన్సులిన్ ను మరింత సమర్థవంతంగా వాడుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ తగ్గి డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా కివి పండ్లను వర్షాకాలంలో తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# కుంకుమ పువ్వు కేవలం గర్భిణీలకే కాదు.. అందరికీ ఎంతో మేలు చేస్తుంది..!



గర్భంతో ఉన్న మహిళలు కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగాలని మన పెద్దలు చెబుతుంటారు. వైద్యులు కూడా ఇదే విషయాన్ని సూచిస్తుంటారు. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగడం వల్ల గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలు ఆరోగ్యంగా పుడతారని వైద్యులు చెబుతుంటారు. అయితే కుంకుమ పువ్వు అనగానే కేవలం గర్భిణీలు మాత్రమే దీన్ని తీసుకోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. వాస్తవానికి కుంకుమ పువ్వును అందరూ తీసుకోవచ్చు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కుంకుమ పువ్వు రెక్కలు 2 తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు తాగవచ్చు. ఇలా కుంకుమ పువ్వుతో తయారు చేసే టీని తాగుతుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**మానసిక సమస్యలకు..**

కుంకుమ పువ్వు టీని సేవించడం వల్ల మన మెదడులో న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తి పెరుగుతుంది. డోపమైన్, సెరొటోనిన్‌లు అధికంగా ఉత్పత్తి అవుతాయి. వీటిని మూడ్‌ను నియంత్రించే సమ్మేళనాలుగా చెబుతుంటారు. అందువల్ల కుంకుమ పువ్వుతో తయారు చేసే టీ ని తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. కుంకుమ పువ్వులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా క్రోసిన్, క్రోసెటిన్, సఫ్రనాల్, కాంప్‌ఫెరాల్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధుల వంటి ప్రాణాంతక రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.


**గుండె ఆరోగ్యానికి..**

కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఈ టీని సేవిస్తుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. శరీరంలో క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా పెద్దపేగు, బ్రెస్ట్, లంగ్, ప్రోస్టేట్, బోన్ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. ఈ విషయాన్ని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా నిరూపించారు. కుంకుమ పువ్వు టీని రోజూ తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. కుంకుమ పువ్వుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలను రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా అడ్డుకోవచ్చు.

**మహిళల సమస్యలకు..**

మహిళలకు నెలసరి సమయంలో అనేక రకాల సమస్యలు వస్తుంటాయి. అలాంటి వారు కుంకుమ పువ్వు టీని సేవిస్తుంటే ఫలితం ఉంటుంతి. దీంతో వారికి ఉండే చిరాకు, తలనొప్పి, ఆహారంపై యావ, నొప్పులు వంటి సమస్యలు తగ్గిపోతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కుంకుమ పువ్వు టీని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కుంకుమ పువ్వు టీని తప్పకుండా తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. కంటి చూపును పెంచుతాయి. కళ్ల సమస్యలు ఉన్నవారు కుంకుమ పువ్వు టీని తాగుతుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇలా కుంకుమ పువ్వుతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# దానిమ్మ పండ్లను తినడం మరిచిపోకండి..



## ఎన్నో లాభాలను పొందవచ్చు..!

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఈ పండ్లు కనిపిస్తుంటాయి. దానిమ్మ పండ్లను తినేందుకు చాలా మంది ఇష్టం చూపిస్తుంటారు. ఈ పండ్లతో జ్యూస్ తయారు చేసి కూడా తాగుతుంటారు. దానిమ్మ పండ్లను ఈ సీజన్‌లో రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు దానిమ్మ గింజలను తింటే సుమారుగా 144 క్యాలరీల శక్తి లభిస్తుంది. 32 గ్రాముల పిండి పదార్థాలు, 7 గ్రాముల ఫైబర్, 3 గ్రాముల ప్రోటీన్లు, 2 గ్రాముల కొవ్వు, అధిక మోతాదులో విటమిన్ సి, కె, బి9, పొటాషియం, మాంగనీస్, కాపర్, ఫాస్ఫరస్, మెగ్నిషియం వంటి పోషకాలు లభిస్తాయి. దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

**యాంటీ ఆక్సిడెంట్లు అధికం..**

యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లలో దానిమ్మ పండ్లు ఒకటని చెప్పవచ్చు. ఈ పండ్లలో ప్యూనికాలాజిన్స్, ఆంథోసయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్లే ఈ పండ్లు ఎరుపు రంగులో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షిస్తాయి. దీని వల్ల వయస్సు వెనక్కి మళ్లుతుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే నాడీ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ జ్యూస్‌ను తాగితే ఇంకా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.


**గుండె ఆరోగ్యానికి..**

దానిమ్మ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఎంతటి వాపులను అయినా సరే ఈ పండ్లు తగ్గిస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అలాగే ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ (ఐబీడీ) సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మెటబాలిక్ వ్యాధుల నుంచి సైతం బయట పడవచ్చు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్తగా ఉండవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

**క్యాన్సర్ రాదు..**

దానిమ్మ పండ్లలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం దానిమ్మ పండ్లను రోజూ తింటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం మేలు జరుగుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దానిమ్మ పండ్లను తింటే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ముఖ్యంగా చిన్నారులకు ఈ పండ్లను తినిపిస్తే వారి తెలివితేటలు పెరుగుతాయి. చదువుల్లో రాణిస్తారు. ఈ పండ్లను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఈ పండ్లను తింటుంటే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే ప్లేట్‌లెట్లను పెంచడంలోనూ దానిమ్మ ఎంతగానో సహాయం చేస్తుంది. కనుక ఈ పండ్లను ఈ సీజన్‌లో తినడం మరిచిపోకండి. లేదంటే అనేక లాభాలను కోల్పోతారు.

# డార్క్ చాకొలెట్లను తరచూ తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా..



చాకొలెట్లలో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. వీటిని చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. అయితే అన్ని చాకొలెట్లూ ఆరోగ్యకరం కాదు. కానీ డార్క్ చాకొలెట్లు మాత్రం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాకొలెట్లలో కొకొవా అధికంగా ఉంటుంది. కనుక అలాంటి చాకొలెట్లను తింటే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. డార్క్ చాకొలెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఈ చాకొలెట్లు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ చాకొలెట్లలో ఫ్లేవనాల్స్ ఉంటాయి. ఇది ఒక రకమైన ఫ్లేవనాయిడ్స్ జాబితాకు చెందుతుంది. అలాగే వీటిలో పాలిఫినాల్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి.

**గుండె ఆరోగ్యానికి..**

డార్క్ చాకొలెట్లలో అనేక ఆర్గానిక్ సమ్మేళనాలు ఉంటాయి. సాధారణంగా మనకు. ఇవన్నీ బెర్రీ జాతులకు చెందిన పండ్లలో అధికంగా లభిస్తాయి. కానీ డార్క్ చాకొలెట్లను తినడం వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లను అధికంగా పొందవచ్చు. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. డార్క్ చాకొలెట్లలో అధికంగా ఉండే ఫ్లేవనాల్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది రక్త నాళాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా ఉంటాయి. కనుక హైబీపీ ఉన్నవారు డార్క్ చాకొలెట్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**దయాబెటిస్ నియంత్రణకు..**

డార్క్ చాకొలెట్లలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్త పడవచ్చు. డార్క్ చాకొలెట్లు తియ్యగా ఉంటాయి. కానీ తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. పైగా ఈ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా డార్క్ చాకొలెట్లను తినవచ్చు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు.

**మెదడు యాక్టివ్‌నెస్ కోసం..**

డార్క్ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ మెదడుకు రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా మారుతుంది. అప్రమత్తత పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు. చిన్నారులకు డార్క్ చాకొలెట్లను తరచూ ఇస్తుంటే వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. చదువుల్లోనూ రాణిస్తారు. అయితే డార్క్ చాకొలెట్లను మాత్రమే ఇవ్వాలి. చక్కెర అధికంగా ఉండే సాధారణ చాకొలెట్లను ఇవ్వకూడదు. ఇక డార్క్ చాకొలెట్లను తినడం వల్ల మన శరీరంలో ఎండార్ఫిన్లు రిలీజ్ అవుతాయి. ఇవి ఫీల్ గుడ్ హార్మోన్ల జాబితాకు చెందుతాయి. కనుక మన మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్ర లేమి నుంచి బయట పడవచ్చు. ఇలా డార్క్ చాకొలెట్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా



హాలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.



# ప్లాస్టిక్ భూతం గుప్పిట్లో "లక్ష్మీపురం" మార్కెట్!

## నిబంధనలు కాగితాలకే.. విచ్చలవిడిగా కవర్ల వినియోగం

- గన్నీ సంచుల్లోనే కూరగాయలు తేవాలన్న నిబంధనకు తూట్లు
- తనిఖీలు ఫొటోలకే పరిమితం.. నాలుగు రోజుల హడావుడి తర్వాత షరా మామూలే
- ప్లాస్టిక్ వినియోగాన్ని కట్టడి చేయడంలో మార్కెట్ అధికారుల వైఫల్యం

వరంగల్, నేటిధాత్రి:
వరంగల్ నగరంలోని లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌ను ప్లాస్టిక్ భూతం కబళిస్తోంది. నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అడ్డుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో మార్కెట్ పరిసరాల్లో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లేదర్శనమిస్తున్నాయి. కూరగాయలను కవర్లలో తీసుకురావడం, విక్రయించడం యథేచ్ఛగా సాగుతున్నా సంబంధిత అధికారులు కట్టడి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.





మార్కెట్ నిబంధనల ప్రకారం కూరగాయలను గన్నీ సంచుల్లోనే తీసుకురావాలి. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాల్సి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. వ్యాపారులు, కొనుగోలుదారులు ప్లాస్టిక్ కవర్లను విరివిగా ఉపయోగిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

### రెండు తనిఖీలు.. నాలుగు ఫొటోలు.. అంతే!

ప్లాస్టిక్ వినియోగంపై అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నా అవి ప్రచారానికి, ఫొటోలకు మాత్రమే పరిమితమవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. నాలుగైదు రోజులు హడావుడి చేసి ఆ తర్వాత మళ్లీ యథావిధిగా వదిలేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా ప్లాస్టిక్ వినియోగంపై భయం లేకుండా పోయింది.

### ప్రజలకు అవగాహన ఎక్కడ?

ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై వ్యాపారులు, వినియోగదారులకు నిరంతరం అవగాహన కల్పించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని స్థానికులు అంటున్నారు. ప్రత్యామ్నాయంగా గన్నీ సంచులు, పునర్వినియోగ సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

### మార్కెట్ వీడియో చూస్తే పరిస్థితి దారుణం!

లక్ష్మీపురం మార్కెట్‌లోని ప్రస్తుత పరిస్థితిని చూస్తే ప్లాస్టిక్ వినియోగం ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. మార్కెట్‌లో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తున్నాయి. నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులే పట్టించుకోకపోతే ప్లాస్టిక్ రహిత మార్కెట్ ఎలా సాధ్యమన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఫొటోలకే పరిమితమైన తనిఖీలకు స్వస్తి పలికి.. నిరంతర తనిఖీలు, జరిమానాలు, అవగాహన కార్యక్రమాలతో ప్లాస్టిక్ వినియోగాన్ని కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించాలి

- జిల్లా ఏర్పాటు,దేవాదుల నీరు,బ్రిడ్జిల నిర్మాణంపై బీజేపీ వినతి
- దశాబ్దాలుగా కొనసాగుతున్న డిమాండ్.. సీఎం పర్యటనతో మరోసారి తెరపైకి





2016 అప్పుడు టిడిపి ఫ్లోర్ లీడర్,ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా ఏర్పాటుకు వినతి పత్రం ఇస్తున్న వీరేష్ రావు(ఫైల్ ఫోటో)



జిల్లా ఏర్పాటు,పరకాల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

పరకాల,నేటిధాత్రి:
పరకాలను ప్రత్యేక అమరవీరుల జిల్లాగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఈ ప్రాంత ప్రజల్లో దశాబ్దాలుగా కొనసాగుతోంది. పరకాలకు ఉన్న చారిత్రక ప్రాధాన్యం,అమరవీరుల త్యాగాలను గుర్తించి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలన్న ఆకాంక్షతో గతంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా సంఘాలు,స్థానికులు కలిసి ధర్నాలు,ఆందోళనలు,ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లా ఏర్పాటు డిమాండ్‌పై బంద్‌లకు పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా ఈ అంశంపై ఉద్యమాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. అయినా పరకాల జిల్లా ఏర్పాటు అంశం ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 16న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పరకాలకు అధికారిక పర్యటనకు రానుండటంతో జిల్లా ఏర్పాటు డిమాండ్‌కు మరోసారి ప్రాధాన్యం ఏర్పడింది. ఈ సందర్భంగా పరకాలను ప్రత్యేక అమరవీరుల జిల్లాగా ఏర్పాటు చేయడంతో పాటు పట్టణ,నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిని కోరారు.

### ప్రత్యేక అమరవీరుల జిల్లాగా పరకాల

పరకాలకు ఉన్న చారిత్రక ప్రాధాన్యం,అమరవీరుల త్యాగాలను గుర్తించి పరకాలను ప్రత్యేక అమరవీరుల జిల్లాగా ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు కోరారు. గతంలో వివిధ వర్గాలు చేసిన పోరాటాలను పరిగణనలోకి తీసుకుని,పరకాల ప్రజల చిరకాల ఆకాంక్షను ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేవూరి ప్రకాష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పరకాల సమస్యలపై ప్రభుత్వ స్థాయిలో చర్చ జరిగేలా చూడాలని కోరారు.

### నాటి జిల్లా డిమాండ్.. నేడు సీఎం దృష్టికి

ఇదే సమయంలో పరకాల జిల్లా ఏర్పాటుపై యువ నాయకుడు ఇంగిలి వీరేష్‌రావు కూడా స్పందించారు. 2016లో రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో టీడీపీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న సమయంలో తాము యాట నరేష్,ఇతరులతో కలిసి పరకాలను జిల్లాగా ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ సమయంలో ప్రస్తుత పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కూడా అక్కడే ఉన్నారని,పరకాలకు జిల్లా కేంద్రంగా మారేందుకు అర్హతలు ఉన్నాయని నాడు రేవంత్‌రెడ్డి అంగీకరించిన విషయాన్ని వీరేష్‌రావు ప్రస్తావించారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో పరకాలకు వస్తున్నందున,నాటి అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి జిల్లా ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టేలా చూడాలని కోరారు.

### పెద్ద చెరువుకు దేవాదుల నీరు

పరకాల పెద్ద చెరువుకు సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో కామారెడ్డిపల్లి,పోచారం గ్రామాల శివారుల మీదుగా దేవాదుల పైప్‌లైన్ వెళ్తున్న నేపథ్యంలో పోచారం శివారులో ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేసి సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని బీజేపీ నాయకులు కోరారు. సాధ్యమైతే దేవాదుల నీటిని పరకాల పెద్ద చెరువులోకి మళ్లించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### కీలక మార్గాల్లో చెక్‌డ్యామ్‌లు,బ్రిడ్జిలు


గంద్రవాడ దమ్మన్నపేట మార్గంలో చెక్‌డ్యామ్‌తో పాటు బ్రిడ్జి నిర్మించాలని కోరారు. వాగు అవతల ఉన్న పరకాల పట్టణ స్మశానవాటికకు వెళ్లే ప్రజలకు,అక్కడి వ్యవసాయ భూములకు వెళ్లే రైతులకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. అలాగే పాత పోస్టుమార్టం కేంద్రం కొప్పుల మార్గంలో,పోచమ్మ గుడి దామరంచపల్లి మార్గంలో చెక్‌డ్యామ్‌లతో పాటు బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

### విద్యారంగ సమస్యల పరిష్కారానికి డిమాండ్

మరోవైపు సీఎం పర్యటన సందర్భంగా పరకాల విద్యారంగ సమస్యలను కూడా పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరకాలలో నర్సింగ్ కళాశాల,మెడికల్ కాలేజీ ఏర్పాటు,పరకాల,ఆత్మకూర్ ఎస్సీ సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు స్థలాలు కేటాయించి నూతన భవనాలు నిర్మించాలని కోరారు. పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరిపడా టాయిలెట్లు, బాత్రూమ్‌లు,ఇతర మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించాలని కోరారు.

### జిల్లా ఏర్పాటు డిమాండ్‌కు కదలిక వస్తుందా?

దశాబ్దాలుగా కొనసాగుతున్న పరకాల జిల్లా ఏర్పాటు డిమాండ్‌కు గతంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ధర్నాలు,ఆందోళనలు,ప్రదర్శనలు నిర్వహించారు. బంద్‌లకు పిలుపునిచ్చి నిరసనలు వ్యక్తం చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి స్వయంగా పరకాలకు వస్తున్న నేపథ్యంలో ఈ డిమాండ్‌కు మరోసారి ప్రాధాన్యం ఏర్పడింది. ఒకవైపు జిల్లా ఏర్పాటు, మరోవైపు దేవాదుల నీరు,చెక్‌డ్యామ్‌లు,బ్రిడ్జిలు, విద్యారంగ సమస్యలు సీఎం దృష్టికి వెళ్లనున్నాయి. ఈ పర్యటనతో పరకాల ప్రజల చిరకాల జిల్లా డిమాండ్‌కు కదలిక రావడంతో పాటు కీలక అభివృద్ధి సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.



# మున్సిపల్ ఆదేశాలకు విలువ లేదా

## ఆపాలని ఆదేశించినా మళ్లీ ప్లాట్‌లో కట్టడాలు

- 30 సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- రాజకీయ పలుకుబడితోనే పనులు సాగుతున్నాయా?
- మాజీ కార్పొరేటర్ కుటుంబ సభ్యులపై బాధితుడి ఆరోపణలు

కాశీబుగ్గ, నేటిధాత్రి:
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఎనుమాముల 100 ఫీట్ల రోడ్డులో ప్లాట్ వివాదం ముదురుతోంది. వివాదాస్పద స్థలంలో ఎలాంటి కట్టడాలు చేపట్టవద్దంటూ మున్సిపల్ అధికారులు గతంలోనే ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. తాజాగా మళ్లీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని బాధితుడు వెలిగేటి రవికుమార్ ఆరోపించారు. వివరాల ప్రకారం.. సదరు స్థలంలో నిర్మాణాలు చేపట్టరాదంటూ 2025 జూన్ 20న ఫైల్ నంబర్ R-303044/GWMC/Cir-I/TP/2025 ద్వారా మున్సిపల్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కొన్ని నెలల పాటు అక్కడ ఎలాంటి కట్టడాలు జరగలేదు. అయితే గత కొన్ని రోజులుగా మళ్లీ నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు బాధితుడు పేర్కొన్నారు.

### ఫిర్యాదులపై స్పందన ఏదీ?

కట్టడాలు మళ్లీ మొదలవడంతో బాధితుడు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సుమారు 30 సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని రవికుమార్ తెలిపారు. సంబంధిత అధికారి సెలవులో ఉన్నారని సిబ్బంది చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు.

### పోలీసులకు ఆదేశాలిచ్చినా, ఫలితం శూన్యం..?

మున్సిపల్ కార్యాలయం నుంచి స్థానిక పోలీసులకు సైతం ఆదేశాలు జారీ చేసినట్లు బాధితుడు చెబుతున్నారు. అయినప్పటికీ నిర్మాణ పనులు ఎలా కొనసాగుతున్నాయన్నదే ప్రశ్నగా మారింది. మున్సిపల్ ఆదేశాలను అమలు చేయాల్సిన యంత్రాంగం ఎందుకు మౌనం వహిస్తోందని ఆయన ప్రశ్నించారు.

### రాజకీయ అండతోనే ధిక్కరణ?

మాజీ కార్పొరేటర్ కుటుంబ సభ్యులు మున్సిపల్ నోటీసులను సైతం పట్టించుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని రవికుమార్ ఆరోపించారు. రాజకీయ పలుకుబడితోనే అధికారుల ఆదేశాలను ధిక్కరించే పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ తెలియాల్సి ఉంది.


### నోటీసులకు విలువ లేకపోతే ఎలా..?

మున్సిపల్ అధికారులు జారీ చేసిన ఆదేశా లకే విలువ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని బాధితుడు ప్రశ్నించారు. రాజకీయ అండదండలు ఉంటే అధికారుల నోటీసు లను సైతం ధిక్కరించి నిర్మాణాలు చేపట్ట వచ్చా? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీ యాంశంగా మారాయి. ఇప్పటికైనా అధికా రులు స్పందించి ఆదేశాలను అమలు చేసి వివాదానికి తెరదించాలని రవికుమార్ కోరారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు అందిస్తాం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





హసన్‌పర్తి, నేటిధాత్రి:
మహిళల ఆర్థిక, సామాజిక, విద్యా అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. హసన్‌పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని అమిత్ గార్డెన్స్‌లో గురువారం 'మహిళా ఉన్నతి–తెలంగాణ ప్రగతి' పేరిట నిర్వహించిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్‌కు చెందిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు అందిస్తామని తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డుల మంజూరు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని వివరించారు.
తెలంగాణలో సన్నబియ్యం పంపిణీకి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు విద్యా, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ అధ్యక్షుడు చిర్ర రాము, 55వ డివిజన్ అధ్యక్షుడు గడ్డం అరుణ్, 56వ డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, 66వ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్, మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు విసం సురేందర్‌రెడ్డి, వెంకన్న, కనుపర్తి కిరణ్, రవి యాదవ్, నాయకులు, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దోపిడీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ

## యూనిటీ మాల్ ఒప్పందాలపై విచారణ జరపాలి: ఎంపీ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. యూనిటీ మాల్ భూకేటాయింపులపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ భూకేటాయింపులపైనా దర్యాప్తు చేయాలని కోరారు. కాళేశ్వరం



ప్రాజెక్టుపై డీపీఆర్ నుంచి చివరి చెల్లింపుల వరకు సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌కు మద్దతు

## ప్రభుత్వ సహకారం లేకుంటే పనులు జరగవు: పోచారం

కామారెడ్డి, నేటిధాత్రి:
నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డికి మద్దతు ఇచ్చానని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. తన వ్యాఖ్యల్లో రాజకీయ దురుద్దేశం లేదని, స్వార్థం ఉందని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం తలవంచకుండా



పోరాడతానన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999